శ్రీమద్భగవద్గీత (తెలుగు)
పంచమము. సము: వెల రూ. 4–0–0.
(పోస్టింగు పోస్టేజి రూ 0–8–0)
సంస్కృతమూలము, శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు గారు వ్రాసిన తెలుగు టీకాతాత్పర్యవిశేషార్థ వివరణములు గల 400 పుటల గ్రంథము, గీతాధ్యయనము చేయుదారికి మిక్కిలి ఉపయుక్తమైనది.
మేనేజరు, ఆంధ్ర గ్రంథమాల,
7. తంబు చెట్టి వీధి – జి. టి. మదరాసు.

ఆంధ్రపత్రిక

క్రిస్టమస్ అమ్మకము
రబ్బర్ బంతులు.
రబ్బర్ బొమ్మలు.
రబ్బర్ బెలూనులు.
రబ్బర్ గ్రీటింగ్ కార్డు.
పాలపిట్టలు.
ఐ డ్రాపర్సు వగైరా.
బోనస్ రసీదులకు వ్రాయండి.
BHARAT TRADING Co.,
109/111, Mumbadevi Road,
BOMBAY 3.

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 35 No. 250 MONDAY 13th DECEMBER 1948 వెల ఒకఅణా { Founder: K. Nageswara Rao

కమ్యూనిస్టులతో రాజీపడమని చాంగ్ కైషేక్ పై అమెరికా వత్తిడి

'భిక్షాందేహి' పద్ధతికి స్వస్తి

ఆహారసమస్యపై ఐదేళ్లలో దేశం స్వయంసమృద్ధమైతీరాలని దౌలత్‌రాం ఉద్బోధ

బంజరుభూముల సాగుకై రాష్ట్రసంస్థాన ప్రభుత్వముల తాలూకావారీ కృషి అవసరం

బొంబాయి, డిసెంబర్ 11: "అయిదు సం॥లలో దేశాన్ని ఆహారవిషయంలో స్వయంపోషకంగా చేయుటకై వివిధరాష్ట్రాలు సంస్థానాలు తమకృషిని కేంద్రీకరించవలెను. దేశంలో బంజరు భూములను సాగుకిందకు తీసుకునివచ్చుటకే వేయబడిన బ్రహ్మాండమైన పథకమును నిర్వహించుటకుగాను వ్యవసాయయంత్రములు, ఎరువులు కొనవలసిఉన్నది. దీనికి అవసరమైన డబ్బును అప్పు ఇవ్వవలసినదని అంతర్జాతీయ ద్రవ్యనిధినికోరుటకు నిశ్చయించబడినది. అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రతినిధులు, మనకు అప్పునిచ్చుటకు మన ఆర్థికపరిస్థితులను పరిశీలించుటకుగాను ఒకనెలలోపుగా ఈ దేశానికి రానున్నారు. వారు వచ్చులోపుగా మన అవసరముల వివరముల నన్నిటిని సేకరించుకొని ఉండవలెను.' అని కేంద్ర ఆహారమంత్రి జైరాందాస్ దౌలత్‌రాంగారు నేడు ఇక్కడ జరిగిన రాష్ట్రఆహార శాఖా ప్రతినిధుల సమావేశంలో తెలియజేసిరి.

ఈ సమావేశంలో బొంబాయి, చెన్న రాష్ట్రాలు, తూర్పుపంజాబు, మధ్యభారత్ పాటియాలా, హైదరాబాద్, బికనీర్, జయపూర్‌ల ప్రతినిధులు పాల్గొనిరి. భారతప్రభుత్వం తరపున వ్యవసాయశాఖ కార్యదర్శి కె. ఎల్. పంజాబీ, వ్యవసాయోత్పత్తి సలహాదారు డి. ఆర్. సేథి, ఇరిగేషన్ సలహాదారు బిజాన్, వ్యవసాయశాఖా సహాయకార్యదర్శి కృష్ణస్వామిగార్లు పాల్గొనిరి.

బంజరుభూముల సాగుబడి పథకాన్ని గురించి జైరాందాస్ గారు ఈ విధంగా వివరించిరి:

"ఈ పథకమునకు దాదాపు 6½ కోట్ల నుండి 9 కోట్ల ఎకరాలవరకూ బంజరు భూమి సాగుచేయబడును. ఇది నిర్వహించబడవలెనంటే మూడు సమస్యలు ఉండవలెను. (1) భారీట్రాక్టర్లు, చిన్నట్రాక్టర్లు ఇతర యంత్రసామగ్రులు. (2) గొట్టపు బావులనుతవ్వు యంత్రములు. (3) రసాయనిక ఎరువులు. కునం జంపు, వృక్ష సంబంధమైన ఎరువులను తగినన్ని ఉత్పత్తి చేసువరకూ, రసాయనిక ఎరువులనుకూడా చాలినంతగా ఉత్పత్తిచేసేవరకూ విదేశాల రసాయనిక ఎరువులపై ఆధారపడక తప్పదు.

మనం ఇంకా ఆహారంకొరకు విదేశాలను యాచించటం గౌరవప్రదంగా లేదు. సాధ్యమైనంతత్వరలో స్వయంపోషకంగా తయారగుటకు అంతా తీవ్రంగా కృషి చేయవలెను. అధికోత్పత్తి, సాగుబడి అవుతున్న భూమి బంజరు భూముల సాగుబడి. కిటిలో మనకుకావలసినవాటిని ఉత్పత్తి చేసుకోవలెను. దేశంలో పంటభూములకు నీటిపారుదల సౌకర్యాలను ఎంతో అభివృద్ధి చేయవలసి ఉన్నది. అందువలన అన్ని రాష్ట్రాలలోనూ, వారివారికి కావలసిన గొట్టపుబావుల తవ్వుయంత్రాల వివరాలను తయారుచేసి అంతర్జాతీయ ద్రవ్యనిధిసంఘం ఇక్కడికివచ్చినప్పుడు తెలియజేయవలెను."

సరిహద్దన పాకిస్థానీయుల దోపిడీ

అమృతసర్, డిసెంబరు 12: భారతపౌరులను దాటి, పాకిస్థానీయులు దోపిడీలు జరుపుటలు గతవారములో మూడుసార్లు సమాచారము వచ్చినది. ఆయుధములు ధరించి దొంగలు పాకిస్థానీయులు 6, 7, తేదీల రాత్రి బాగ్ అనే గ్రామంలో ధర్మసింగ్ అనే అతని ఇంటిపై పడిరి. కొంత సొమ్మును ఇద్దరు ఆడవారిని ఎత్తుకొనిపోయిరట. దొంగిలించబడిన సొమ్ము మొదలైనవాటిని దొంగిలించుకొని పోయినట్లు ఇతర ప్రాంతములనుండి కూడ వార్తలు వచ్చినవి.

భాషా రాష్ట్ర కమిషన్ నివేదిక

13 తేదీన పరిషత్ సభ్యులకు పంచిపెట్టెదరు

న్యూఢిల్లీ, డిసెంబరు 11: 1948 సం॥ డిసెంబరు 13 తేదీ సోమవారంనాడు భాషా రాష్ట్ర కమిషన్ నివేదిక రాజ్యాంగ పరిషత్ సభ్యులకు పంచిపెట్టబడునని అధికారపక్ష ప్రకటనవెలువడినది. ఈకమిషనును రాజ్యాంగ పరిషదధ్యక్షుడు దేర్పరిచినని ఈకమిషనుకు యిదివరలో అలహాబాదు హైకోర్టు న్యాయమూర్తిగానుండిన శ్రీ ఎస్. కె. ధార్ అధ్యక్షుడని పాఠకులకు తెలిసియున్నది.

.అ. ప్రె.

గాంధీనగర్, డిశంబరు 11: 19 నగాక, 16 న గోసేవకులసభ విడుదలనిర్ణయ సభలో జరుగును. భారత ఆహారమంత్రి సభకు అధ్యక్షత వహించనున్నారు.

చాంగ్ సతిద్వారా జరుగుతున్నట్లు షాంఘే రాజనీతిజ్ఞుల అభిప్రాయం

నూతనమంత్రివర్గ ప్రకటనతో చైనా భవిష్యద్విధానం స్పష్టపడే సూచన

తెరవెనుక ఉన్నతాధికారుల సమాలోచనలు

షాంఘే, డిసెంబరు 11: కమ్యూనిస్టులతో శాంతి రాయబారములు సాగించుకొనవలసినదని చైనా అధ్యక్షుడు చాంగ్ కైషేక్‌ను అమెరికా వత్తిడిచేయుచున్నట్లు షాంఘేనగరములోని విషయజ్ఞులైన చైనా రాజకీయవేత్తలు విశ్వసించుచున్నారు.

ప్రస్తుతము వాషింగ్టనులో వున్న మదాంచాంగ్ కైషేక్ ద్వారానూ, నాంకింగ్‌లోని అమెరికన్ రాయబారి డా॥ లైటన్‌స్టూ ఆర్టు ద్వారానూ ఈ ఒత్తిడి జరుగుచున్నదనికూడా వీరి అభిప్రాయము.

అమెరికా ఈ విధముగ ఒత్తిడి చేయుటకు ముఖ్యముగ మూడు కారణములు తెలియుచున్నవి: (1) చైనాప్రభుత్వము ఫలప్రదమైన సంస్కరణలను ప్రవేశపెట్టలేకపోయినందున ఆశాభంగము. (2) చైనా అంతర్యుద్ధమున తలదూర్చుట పట్ల అమెరికా విముఖత. (3) చైనాకమ్యూనిస్టుపార్టీ నాయకుడు మావోట్సేటుంగ్ మరొక మార్షల్ టిటో వలె (యుగోస్లావియా నాయకుడు) పరిణమించవచ్చునను అభిప్రాయము.

చైనా రాజధాని నాంకింగ్ నగరమునకై ప్రస్తుతము జరుగుచున్న యుద్ధములో పర్యవసానమును తేల్చు విజయము గాక పోయినను కనీసము ప్రధానమైన విజయమైన తనకు లభ్యమైన యెడల మార్షల్ చాంగ్ కైషేక్ కమ్యూనిస్టులతో రాజీపడుటకు సమ్మతించవచ్చునని తెలియుచున్నది. ఇటీవల సంభవించిన పరాజయ పరంపర కారణముగ కొల్పోయిన ఖ్యాతిని నాంకింగ్ యుద్ధ విజయము ద్వారా కొంతవరకైన పునః ప్రతిష్ఠించుకొనుటకు వీలుకాగలదు. ఇంతేగాక కమ్యూనిస్టులతో జేరమాడి కొన్ని ప్రయోజనములనైనను సాధించుటకు అవకాశము ఏర్పడగలదు. యుద్ధమూ, శాంతియూ అను విషయముపై చైనా ప్రముఖ రాజకీయ వేత్తలు తెరవెనుక ప్రధానమైన చర్చలు జరుపుచున్నట్లు విషయజ్ఞులు రాయిటర్ విలేఖరికి తెలుపుచున్నారు.

నూతన ప్రధాని సన్‌ఫో, సమగ్రమైన మంత్రివర్గమును ఏర్పాటు చేయవలెనా, లేక ప్రస్తుతమునకు మాత్రము అజ్మాయిషీ వహించి, కమ్యూనిస్టులతో శాంతి రాయబారములు జరపు అధికారముతో తాత్కాలిక ప్రభుత్వమును ఏర్పాటు చేయవలెనా అను సందిగ్ధస్థితిలో వున్నాడు.

ప్రధాని సహా రాజకీయ నాయకులతో జరుపుచున్న చర్చలవిషయమై విశ్వసనీయమైన వార్తలేవీ బయటపడుట లేదు. నూతనమంత్రివర్గసభ్యుల పేర్ల ప్రకటనతో, యుద్ధానుకూల వర్గమువారి వాదనే నెగ్గినదో, శాంతి అనుకూలవర్గము వాదనే నెగ్గినదో స్పష్టపడగలదు.

8 వ పేజీ చూడుడు

తంతితపాలా ఉద్యోగుల కోర్కెలు

నెహ్రూ జయప్రకాశ్ చర్చల వైఫల్యము

న్యూఢిల్లీ, డిశంబరు 11: జయప్రకాశ్, నెహ్రూ సంప్రతింపులు భగ్నమైనట్లు తెలిసినది. సమ్మెకుదిగుట ఉచితముకాదని కరువుభత్యమును అధికము చేసిన, అధిక చలామణి యెక్కువ అవునని పండిత నెహ్రూ చెప్పెనట. అయితే ఆహారవస్తువుల ధరలు పెరిగినవనియు, అందువల్ల ధనలను అదుపులో నుంచలేకపోయిన పుడు కార్మికులను తప్పు బట్టుట ఉచితముకాదని జయప్రకాశ్ చెప్పెనట. (స్వ. వి.)

'కెయిరో, డిశంబరు 11: ట్రాన్సు జోర్డాన్‌రాజు అబ్దుల్లా ఆధిపత్యమున, పాలస్తీనా ట్రాన్సుజోర్డానుల ఏకీకరణను తాను అంగీకరింపబడలనని ఈజిప్టురాజు, ట్రాన్సుజోర్డానుకుతప్ప అన్ని అరబుదేశములకు తెలియజేసెను.

హైద్రాబాద్ సంస్థానంలో ప్రశాంత జీవితం

జఫ్రుల్లాఖాన్ అసత్యారోపణల ఖండన: మిలిటరీ గవర్నర్‌కు నైజాం నవాబు లేఖ

హైదరాబాదు, డిసెంబరు 12: హైదరాబాదు సంస్థానంలోని పరిస్థితులు నానాటికి అధ్వాన్నమై పోవుచున్నవనీ, భద్రతామండలి వెంటనే తగుచర్య తీసుకొనవలెనని జఫ్రుల్లాఖాన్ యిటీవల చేసిన ప్రకటనను ఖండించుచు నిజాం నవాబు హైదరాబాదు మిలిటరీ గవర్నరు మేజర్ జనరల్ చౌదరీగారికి ఒక లేఖ వ్రాసెను.

"సంస్థానంలోని పరిస్థితులు కొన్ని నెలలకిందటకంటె యిప్పుడు ఎంతో బాగుపడినవి. నా సంస్థానంలోని ప్రజలు శాంతిజీవనము గడుపుచున్నారు. గత మంత్రివర్గం ఇవలోజులలో పరిపాలన ఛిన్నాభిన్నమైపోయినదనుటలో సందేహం ఏ మాత్రంలేదు. ప్రస్తుతప్రభుత్వం పరిపాలనాయంత్రమును పునరుద్ధరించుటయే గాక దానిని అభివృద్ధికూడ చేసినది. ప్రస్తుతప్రభుత్వం సమర్థమైనది. నిష్పాక్షికమైనదనీ మిలిటరీ ప్రభుత్వకృషిఫలితంగా నాప్రజలు ప్రశాంత జీవితము గడుపుచున్నారు. జఫ్రుల్లాఖాన్ చేసిన ప్రకటన పూర్తిగా అసత్యములతో నిండియున్నది." అని నవాబు తన లేఖలో తెలియజేసెను.

లేఖ పూర్తిపాఠం

మేజర్ జనరల్ చౌధరీగారికి నవాబు నుండి నిన్న మధ్యాహ్నం వచ్చిన లేఖ పూర్తిపాఠ మిట్లున్నది.

ప్రియమిత్రమా

"హైదరాబాద్ సంస్థానంలోని పరిస్థితులు నానాటికి అధ్వాన్నమై పోవుచున్నవనీ, భద్రతామండలి వెంటనే తగు చర్య తీసుకొనవలెననీ, జఫ్రుల్లాఖాన్ తిరిగియిటీవల చేసినప్రకటనను పత్రికలలోచూచి ఆశ్చర్యపోయినాను.

వాస్తవానికి సంస్థానపరిస్థితి కొన్ని నెలలకిందటకంటె యిప్పుడు ఎంతో బాగుపడినది. నా సంస్థానంలోని ప్రజలు శాంతిజీవనం గడుపుచున్నారు.

గత మంత్రివర్గం చివరిరోజులలో పరిపాలన ఛిన్నాభిన్నమై పోయినదనుటలో సందేహం ఏ మాత్రంలేదు. మిలిటరీ ప్రభుత్వం పరిపాలనాయంత్రమును పునరుద్ధరించుటయేకాక అభివృద్ధికూడ చేసినది.

ప్రస్తుతప్రభుత్వం సమర్థవంతమైనదనీ, నిష్పాక్షికమైనదనీ సంస్థానంలోని వారందరుఅభిప్రాయపడుచున్నారు.

మిలిటరీ ప్రభుత్వంయొక్క ప్రశంసాపాత్రమగు కృషిఫలితంగా నాప్రజలు ప్రశాంతజీవనం గడుపుచున్నారు. జఫ్రుల్లాఖాన్ చేసిన ప్రకటన పూర్తిగా అసత్యములతో నిండియున్నది."

మీ విశ్వాసపాత్రుడు,
(సం) నిజాం VII.

జఫ్రుల్లాఖాన్ ప్రకటన సంస్థాన ప్రజలలో, హిందువులలోను, ముస్లింలలోను కూడ, ఆగ్రహం కలుగజేసినది. అనేక మంది హింసానాయకులు, ముస్లిం నాయకులు, సంస్థానంలోని ప్రజలు, హిందువులు, ముస్లింలు కూడ మిలిటరీ ప్రభుత్వ నిష్పాక్షిక పరిపాలనకింద జీవనదిన వ్యవహారముల చూసుకొనుచు, నిర్భయంగా ఉంటూ, ప్రశాంతజీవనము గడుపుచున్నారని ప్రకటనలు చేయుచు జఫ్రుల్లాఖాన్ ఆరోపణను ఖండించిరి:

"నేరం ఋజువుకాని రజాకార్ ఖైదీలందరు విడుదల చేయబడుటతో మిలిటరీ ప్రభుత్వనిష్పాక్షిక విధానంలో ముస్లిం లందరకు పూర్తివిశ్వాసం ఏర్పడినది." అని ఒక ముస్లిం ప్రముఖుడు చెప్పెను.

ఓరుగల్లు, డిసెంబరు 7: జోర్నకల్లు కాంగ్రెసు కార్యాలయంపై డిసెంబరు 6 రాత్రి సుమారు 100 మంది సాయుధ కమ్యూనిస్టులు. వి. కొండ్లు కాల్చిరి. స్థానిక ప్రత్యేక సాయుధ పోలీసులు తోడ్నగూడెం వెళ్లుటను అవకాశంగా తీసుకొని యీ దాడి జరిపిరి. యీ విషయం తెలియగానే పోలీసువారు తిరిగి వచ్చి ప్యాట్రోలింగుకు బాగి యుండి కాల్చుచున్న కమ్యూనిస్టులపై తిరిగి కాల్పులు జరిపిరి. కమ్యూనిస్టులు పారిపోయిరి. ఎవరికీ అపాయం జరగలేదు.

పాలస్తీనాలో శాంతిస్థాపనకు త్రైరాజ్య ప్రతినిధుల సంఘం

బెర్నాడోట్ పథకమునకు స్వస్తి: ఐక్యరాజ్యసమితి నిర్ణయము

పారిస్, డిసెంబర్ 11: పాలస్తీనాలో శాంతిస్థాపనకు కృషిచేయవలసినదిగా బ్రిటను, ఫ్రాన్సు, అమెరికా ప్రతినిధులతోకూడిన ఒకసంఘమును నియమించవలెనని గతరాత్రి ఐక్యరాజ్యసమితి నిర్ణయించెను. ఇంతటితో బెర్నాడోట్ పథకమునకు పూర్తిగా స్వస్తి చెప్పబడినది. బ్రిటిషు ప్రతిపాదనల స్వరూపము మారిపోయినది.

రాజీసంఘము 5 గురితోకూడియుండవలెనని సోవియటుప్రతినిధి విషిన్‌స్కీ వాదించెను. ఆమోదింపబడిన తీర్మానమునకు 35 గురు అనుకూలురు, 17 గురు ప్రతికూలురు, 8 గురు తటస్థులుగా వుండిరి. ఆరు ఆరబు, తూర్పు యూరపుదేశములు పాలస్తీనా, అఫ్ఘనిస్తాన్, క్యూబా, వ్యతిరేకముగ ఓటుచేసినవి. తటస్థులుగా వున్నవారిలో భారతదేశమున్నది. యూదు అరబుపక్షములను వెంటనే కలిసికొని, భద్రతామండలి తాఖీదులను అమలుజరుపవలసినదిగా రాజీ సంఘము ఆజ్ఞ పంపబడెను. తరువాత మధ్యవర్తిని తొలగించి, ప్రవీణుల సంఘమును నియమించెదరని సమితిసూచన చేసెను.

పుణ్యక్షేత్రములను రక్షించవలెనని, జరూసలేమ్ సమితి అధ్యర్థముక్రిందనుండవలెనని, అక్కడ ఎవరి సైన్యములు వుండకూడదని, కాందిశీకులు తమ ఇండ్లకు తిరిగి పోవలెనని తీర్మానము సూచించెను. విభజనతప్ప గత్యంతరములేదని రష్యా ప్రతినిధి వాదించెను.

ట్రాన్సు జోర్డాన్ పార్లమెంటు

అమ్మాన్, డిశంబరు 11: సోమవారము ట్రాన్సుజార్డాన్ పార్లమెంటు కనుక అంగీకరించిన, ట్రాన్సుజోర్డాను, పాలస్తీనాలకు అమానుల్లా రాజుగా ప్రకటింపబడును. జరిగో కాంగ్రెసు తీర్మానమును నాలుగు కోణాలక్రితము ట్రాన్సుజోర్డాను మంత్రివర్గము ఆమోదించినది. ఈబిల్లు నిరిపయోగ మగునికి అంగీకరించలేదు. జరిగో కాంగ్రెసు తీర్మానము అబ్దుల్లా పాటించవలసినదిగాకూడు, అని అరబ్‌లీగు కార్యదర్శి అజాంపాషా తెలిపెను.

పాలస్తీనాలో యూదురాజ్యమును స్థాపించుటవల్ల కలిగే విపత్తు పరిణామమును వివరించవలసినదని సిరియా అధ్యక్షుడు ఐక్యరాజ్యసమితి కార్యదర్శి ట్రిగ్‌వీకి విజ్ఞప్తిచేసెను. నూతన మంత్రివర్గమును స్థాపించ నవసరములేనని అధ్యక్షుడు అమీద్ అజెల్ అర్సలాన్‌కు తెలిపెను. దేశరాజకీయ పరిస్థితిని తెలిపి, తన నిశ్చయమును, తెలుపుటకు అధ్యక్షుడు శాసన సభ్యులందరినీ నేడు సమావేశపరచును.

మదాంచాంగ్ దౌత్యం విఫలమైనట్లే?

వాషింగ్టన్, డిసెంబరు 11: ఇప్పటి వరకు ఏర్పడిన పరిస్థితులధోరణినిబట్టి మూడవ మదాం చాంగ్‌కైషేక్ దౌత్యము విఫలమైనట్లేనని ఇచ్చట రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుచున్నారు. తటస్థ సూచించిన అవసర సహాయ విధానమువల్ల అమెరికా ప్రభుత్వము ఏవిధమైన వాగ్దానములను ఇచ్చి వుండలేదు. ట్రూమన్‌గాని, వార్జిమార్షల్‌గాని ఇట్టి వాగ్దానములనిచ్చుట బహుశా జరుగదు. (అ. యు. ప్రె.)

'గీతాసిద్ధాంతాలను అనుసరించండి'

మానవుడు పుట్టవచ్చు, గిట్టవచ్చుగాని దేశం శాశ్వతమని నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, డిసెంబరు 11: బుద్ధదేవుని తత్వజ్ఞానము, గాంధిమహాత్ముని కర్మయోగము, గీత బోధించు సిద్ధాంతములు రాజకీయములలో నన్నింతనానినిగా చేసినవి అని నేడు బిల్లామందిరములో పానిక సనాతన ధర్మసభవారి యాజమాన్యమున జరిగిన గీతా జయంతి ఉత్సవములలో నుపన్యసించుచు భారత ప్రధాని పండిత నెహ్రూగారు ప్రకటించిరి.

పూర్వకాలములో భారతదేశము మహోన్నతస్థితియందుండెనని, ఇతరదేశములవారు భారతదేశమును ఉపదేష్టగా నెంచుచుండిరని పండితుడు చెప్పుచు తిరిగి మనము మనదేశమును బలపరుచుకొనవలెనని, నూతనముగా చేకూరి స్వాతంత్ర్యము బలమునకు, సంపదకు పాత్రమగుచు ప్రజలు తలచవలెనని చెప్పిరి. సంకుచితదృష్టిని విడనాడి, గీత బోధించు సిద్ధాంతములు ననుసరించవలెనని పండితుడు యువకులను నుద్బోధించుచు యిట్లనిరి: "నేడు నాయకులుగా నున్నవారి స్థానమును మీరు ఆక్రమింపవలసియుందురు. మానవుడు వచ్చును, జెళ్ళిపోవును, కాని దేశము శాశ్వతము. మన ప్రజల రాజకీయ దృష్టిని పూర్తిగా మార్చి దేశమునకు వ్రాలును పోయుట యువకుల కర్తవ్యమై యున్నది."

నెహ్రూ పటేల్ల ప్రశంస

అ. భా. సనాతన ధర్మసభ ప్రధాన కార్యదర్శి శ్రీ గోస్వామి గణేశదత్తుగారు ప్రధానిని ఆహ్వానించుచు "గాంధి మహాత్ముడు భారతదేశమునకు హృదయమని, పండిత నెహ్రూగారు మనస్సని, సర్దార్ పటేల్ బాహువులని చెప్పెను. ప్రపంచ ప్రజలకు భారతదేశము యెడల గౌరవ భావము కలుగచేసినందుకు భారతప్రజలు నెహ్రూగారికి కృతజ్ఞతాబద్ధులై యున్నారనిరి.

పండిత నెహ్రూగారు మహాసభలో నుపన్యసించు చుండగా ముగ్గురు యువకులు ఒక పెద్దసంపును చేర్చి "సామ్రాజ్య వ్యవస్థకు పతనము సంభవించుగాక" అని కేకలువేసిరి. పోలీసులు వారిని పట్టివేసిరి. (అ. ప్రె.)

మదరాస్ హిందూమహాసభ కార్యదర్శి నిర్బంధం

చెన్నపట్నం, డిశంబరు 12: మదరాసు హిందూమహాసభ కార్యదర్శి, శ్రీ యం. వి. గణపతి అడ్వకేటుగారిని, కార్యవర్గ సభ్యులైన, శ్రీ పరశ్రామ్ జెతానంద్‌గారిని పోలీసు అధికారులు యీ దినం మధ్యాహ్నం నిర్బంధించి కమిషనరు ఆఫీసుకు తీసుకొనివచ్చిరి.

సూజివీడులో 30 మంది అరెస్టు

సూజివీడు, డిసెంబరు 11: నిన్న ఉదయం స్థానికంగా రాష్ట్రీయ స్వయంసేవక సంఘమునకుసంబంధించిన వారిని దాదాపు 30 మందిని పోలీసులు అరెస్టుచేసిరి.

ఇండొనీసియా రిపబ్లిక్‌తో సమాధానం కుదురుట అసంభవమట

ఇక చర్చలు జరిపేదిలేదని డచ్చి ప్రకటన:

హేగ్, డిసెంబరు 11: ఇండొనీసియా రిపబ్లిక్‌లో తాము జరుపుచున్న సంప్రదింపులన్నీ పూర్తిగా భగ్నమైపోయినవని అంగీకరిస్తూ డచ్చిప్రభుత్వం నేడు ప్రకటించినది. సంప్రదింపులలో దాదాపు ప్రతి అంశంమీదనూ ప్రతిష్టంభన ఏర్పడినదనీ, ముఖ్యంగా సాయుధ సైన్యాలపై అధికారం ఎవరిది అన్న అంశంతోనూ, డచ్చి ప్రతినిధికి ఉండవలసిన అధికారాల విషయంతోనూ పరిష్కారం ఎంతమాత్రమూ కుదరలేదనీ డచ్చిప్రభుత్వప్రకటన తెలుపుతున్నది. రిపబ్లిక్ ప్రభుత్వం మొదట అంగీకరించిన అంశాలను కూడ తరువాత పోదామనినదని. ఇక తాత్కాలిక ఫెడరల్‌ప్రభుత్వస్థాపనను అంగీకరించిన రిపబ్లికనేతర ఇండొనీసియన్లలో దానిని స్థాపించుట మాత్రమే చేయవలసిన పని అని ఆప్రకటన హెచ్చరించినది.

అయితే ఈ ఫెడరల్ వ్యవస్థలో తమవాటాపైనా పోరుటకు రిపబ్లికనకు అవకాశమివ్వబడునని ఆ ప్రకటన తెలియజేసినది.

నగరంలో రాష్ట్రీయ స్వయం సేవకసంఘ ప్రచారకుల అరెస్టు

ప్రభుత్వ నిషేధాజ్ఞా ధిక్కరణ ఫలితము

చెన్నపట్నం, డిశంబరు 11: గాంధీ హత్యతో ఆర్. యస్. యస్. కు సంబంధం లేదని, ఆర్. యస్. యస్. పై ఆంక్షను తొలగించుమని వెంటనే రాష్ట్రీయ స్వయంసేవక సాయకులను విడుదల చేయవలెనని కోరుచూ చేతితో వ్రాయబడ్డ ప్రకటన కొరితములను గోడలకు అంటించినందుకును, నిన్న సాయంత్రం, తిరువళ్లిక్కేణి సముద్రతీరమున ప్రదర్శనము జరుపయత్నించినందుకును, ఆర్. యస్. యస్. తో సంబంధముగలిగినట్లు ఎంచబడిన 64 మందిని నగరములో పోలీసులు అరెస్టుచేసిరి.

ఇందులో ప్రకటనలు అంటించిన నేరమున 14 నరు అరెస్టు చేయబడిరి. పెరంబూరులో అట్టి నేరముచేసిన 5 నరికి ఎగ్మూరు గౌరవమేజిస్ట్రేటు చెరి 2 రూ. జరిమానా విధించెను.

తిరువళ్లిక్కేణి సముద్రతీరమున నిన్న సాయంకాలం 5 గం. సభ జరుపుటకు యత్నించినందుకు 49 మందిని పోలీసులు అరెస్టుచేసిరి. ఈ సమావేశము కన్వీనరు నరసింహన్ కూడా అరెస్టు చేయబడెను. పైవారు పోలీసు ఆంక్షకు వ్యతిరేకముగా ఊరేగింపు చేసిరి.

పులియంతోపులో "నన్నారి" అనే వారపత్రిక కార్యాలయము పోలీసులు నిన్నరాత్రి సోదాచేసి కొన్ని ప్రతులను క్రొత్తి ఉత్తరాలను పట్టుకున్నారు. ఎవరూ అరెస్టు కాలేదు. వారపత్రిక హిందూ మతము ఆదర్శములనుమాత్రమే ప్రచారము చేయుచున్నదిగాని, దానికి ఆర్. యస్. యస్. తో ఎట్టి సంబంధములేదని పత్రిక మేనేజరు పోలీసులకు చెప్పినట్లు తెలుస్తున్నది.

శనివారం అరెస్టులు 42

మదరాసు, డిశంబరు 12: శనివారం నాడు 42 రాష్ట్రీయ స్వయం సేవకసంఘం వారు అరెస్టు చేయబడిరి.

పెరంబూరులో సభ ఏర్పాటు చేసినందుకు ఒకరు, కరపత్రాలు పంచినందుకు ఒకరు, తిరువళ్లిక్కేణిలో సభ జరిపినందుకు 40 మంది అరెస్టు చేయబడిరి.

తిరువళ్లిక్కేణి సముద్రతీరానికి 6 గంటలకు 40 మంది పూలదండలు వేసుకొని నేడిరోడ్డుస్థంభంవద్ద చేరిరి. కొందరు ఆర్. యస్. యస్. వారిని విడుదల చేయమని కోరుచు కరపత్రములు పంచిరి. వారిచుట్టు పలువురు జనులు చేరినందున, పోలీసు అధికారులుపోయి, అది అక్రమసంఘమని ప్రకటించి హెచ్చరించిరి. ప్రజలు పోయినాక 40 మందిని అరెస్టు చేసి నిర్బంధించిరి.

మొన్న అరెస్టుచేయబడిన 52 లో 24 వ తేదీవరకు నిర్బంధమునందు రుంచబడిరి. వారిపై 142, 151 సెక్షనుల క్రింద పోలీసు చట్టం క్రింద నేరమారోపించిరి.

ఉదయార్పాళయం హత్యకేసు

హైకోర్టులో ట్రాన్సఫర్ పిటిషను

చెన్నపట్నం, డిసెంబరు 10: జయకొండన్ అనే గ్రామంలో వేలాయుధ పట్టణాచి అను నొక ఉపాధ్యాయుని హత్య గావించినారనే నేరమునకై ఛార్జి చేయబడిన బి. వెంకటానలం పిళ్ళయం. యల్. ఏ., యింకా 10 మంది ముద్దాయిల తరఫున ప్రస్తుతం తిరుచినాపల్లి అడిషనల్ సెషన్సు జడ్జీగా వుండు విచారణ జరుగుచున్న కేసును వేరే యిరవు మేజిస్ట్రేటు ఎదిరద్దకైనా మార్చవలెనని హైకోర్టులో బాధలైన ట్రాన్సఫర్ పిటిషను సందర్భములో న్యా॥ రాజగోపాలన్ గారు యీ దినం కొంతేపటికు వాదనలను విని డిఫెన్సు తరఫు అఫిడవిట్ దాఖలుచేయనిమిత్తం పిటిషన్ విచారణను డిశంబరు 17 వ తేదీకి వాయిదా వేసిరి.

షాఫీ మహమ్మద్‌కు విందు

చెన్నపట్నం, డిశంబరు 11: పెరివ్ పదునుండి విరమింపబోయే షాఫీమహమ్మద్ గారి గౌరవార్థం మదరాసు పౌరులు నిన్న సాయంత్రం కిన్నిమారా హోటలులో విందుచేసిరి. సర్. సి. పి. రామస్వామి అయ్యర్ గారు అధ్యక్షత వహించిరి.

స్కూలు కాలేజీ రోజులనుండి తనకు షాఫీ మహమ్మద్ గారితో పరిచయమున్నదని సర్. సి. పి. గారు పలికిరి. శ్రీ పి. తాణులింగ మొదలియార్ గారు బతిన సత్కార పద్యమువారి సన్మాన పత్రమును చదివి వినిపించగా పురస్కరించిన నొక పుస్తకములో దానిని షాఫీ మహమ్మద్ గారికి సమర్పించిరి. షాఫీ మహమ్మద్ గారు 20 యేండ్లుగా కాంగ్రెసు వాదిగా దేశానికి చేసిన సేవ కృతజ్ఞతా పత్రము స్తుతించెను.

షాఫీ మహమ్మద్ గారు ఉచితరీతిని ప్రత్యుత్తర మిచ్చుచూ తనకు పౌరులు చేసిన సత్కారమునకు కృతజ్ఞతలు తెలిపిరి.

ప్రపంచంలో సంస్కృత భాషా ప్రాశస్త్యం

పారిస్ విశ్వవిద్యాలయాధ్యాపకుని ప్రశంస

చిదంబరం, డిసెంబరు 10: "సైనిక, ఆధ్యాత్మిక, విజ్ఞాన రంగములలో అతి ప్రాచీనమైన, మానవీయమైన ఉన్నతమ సంప్రదాయమును కలిగిన పవిత్ర భూమి యగుటచేతనే, భారతదేశమును సమస్త ప్రపంచము ప్రేమించి గౌరవించుచున్నది. ఈ సంప్రదాయమంతా, సంస్కృతభాషా సారస్వతమును నిధిలో దాచియుంచబడెను" అని పారిస్ విశ్వవిద్యాలయ సంస్కృత భాషాధ్యాపకుడు లూయిరెనే సంస్కృత భాషా ప్రాశస్త్యమునుగురించి అన్నామలై విశ్వవిద్యాలయములో ప్రసంగించుచూ నుడివెను.

కలకత్తాలో బెంగాలీవలె దక్షిణాదిన తమిళభాషగూడా చాలా ముఖ్యమైనదని, ఆధునిక భాషలలో తమిళముగూడా ఒకటైనప్పటికి, ప్రాంతీయ భాషయేనని, భారతీయులలో ఏకత్వతా సంధాయకమైన వివిధభావములు తద్వారా సంస్కృతి అభివృద్ధి పొందుటకు మూలాధారము సంస్కృత భాషయేనని రెనే కొనియాడెను. సంస్కృతభాషను అభివృద్ధిగావించినట్లయితే, ప్రాంతీయ భాషయైన తమిళభాషాభివృద్ధి నెనుకపడు నవసరమును అనవసరమని అనుచూ, తన దేశంలో ప్రతి వ్యక్తి లాటిన్ భాషను నేర్చుకొనుట కర్తవ్యతాసక్తి చూపునని అయినా ఫ్రెంచి లాటిన్ భాషలమధ్య స్పర్ధ యేర్పడుననే ఆలోచనే వారికి వుండదని రెనే చెప్పెను.

"భారతదేశములో, మతమునకు వేదాంతమునకు, విజ్ఞానశాస్త్రమునకు మూలపునాది సంస్కృతమే. భారతదేశమీ నాడీ ఉత్కృష్ట స్థానమందుండుటకు కారణం సంస్కృతమే. మరోవిధముగా చెప్పవలెనంటే, యీనాడు యింకా ప్రపంచంలో నిలచివున్న ప్రాచీన నాగరికత లన్నింటిలోకి ఉత్తమోత్తమమైన నాగరికత భారతదేశంలో వున్నది. ద్రవిడసారస్వత సంస్కృతులివుంటే వుండవచ్చు; అయితే సంస్కృతంవలె, అసామాన్య భాషా ప్రాబల్యంగల యే వేదాంతము, విజ్ఞానము లేదు. శంకరాచార్య, రామానుజాచార్య మొదలగువారు సంస్కృతముసే వాడినారు." [illegible]

సంస్కృతం బ్రాహ్మణులసొత్తుగా కొందరనుకున్నారు. గొప్ప ఇతిహాసములకు, పద్య కావ్యములకు, అర్థశాస్త్రానికి శాస్త్రములకు నీతికథలకు, వర్ణజేదముతో ఏమైనా సంబంధం ఉన్నదా. ఈ శాస్త్రములను చదువుటకే నా జీవితమును అంకితం చేసితిని గనుక నేను బ్రాహ్మణుడనే అని అనెదరా?

ఉత్తరాదివారు హిందీని జాతీయభాషగా గుర్తించుటకు చేయు ప్రయత్నమును అరికట్టు నిమిత్తం, సంస్కృతభాషపై పోరాటము సాగించుట అవసరమని మద్రాసు దక్షిణాదిన. అయితే, హిందీని జాతీయ భాషగా చేసుకోదలచుకోకపోతే, సంస్కృతము పైకి తెచ్చుట మంచిది. విదేశీయప్రాబల్యమేగాక లేని స్వచ్ఛమైన సంస్కృతమును, కాశ్మీర్ నుండి, కన్యాకుమారివరకు భారతీయ సంస్కృతికి తన భాషగా స్వీకరించుట ఉత్తమము. ఆర్య మత ప్రచారము నాచారముగా చేసుకొని ఒక్క సంస్కృతభాషయే, అష్టనిస్సాన్ టిబెట్, చైనా, జపాను, మొదలు గూర్చి ప్రాచ్య దేశములలోనూ, ఆగ్నేయ ఆసియా ఖండముతోనూ పరివ్యాప్తి చెందినది. కాబట్టి సంస్కృతమునకు, ఒక ప్రత్యేక వర్గమునిగాని, భాష ఆనిగాని, యేమీ లేదు.

ఉన్నత విద్యాభ్యాసమునకు ఒక కేంద్రమును సృష్టించి, సంస్కృత భాషకు చెందిన వివిధ శాఖలలోనూ, తత్వశాస్త్ర పరిశోధనలనుగూర్చి ప్రభుత్వం ప్రోత్సహించవలెను.

మనం ఒప్పుకొనినూ, ఒప్పుకొనక పోయిననూ, భారతజాతీయ సౌధమంతా సంస్కృతమనే సిమెంటుతో నిర్మింపబడినదే. కనుక సంస్కృతం ఉండితీరవలసినదే. దానిని వదలుకోలేము లేదు

13 వ్వర లక్షల కాండీతీతులు

కలకత్తా, డిసెంబరు 11: పూర్వ పాకిస్థానమునుండి పస్చిమబంగాలకు సెప్టెంబరు నెల 3 వ వారమునుండి అక్టోబరువరకు దాదాపు 13½ లక్షల మంది శరణార్థులు వలస వచ్చినట్లు ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్ వారు సేకరించిన వివరములు తెలుపుచున్నది.

మూలవిద్యా శిక్షణ కేంద్రాలు

వచ్చే ఏడు 34 తెరువబడును

విద్యామంత్రిగారి ప్రసంగం

మదరాసు, డిసెంబరు 12: "గాంధీగారు సూచించిన మూల విద్యావిధానమునందు శిక్షణకై యిప్పుడున్న ఉపాధ్యాయ శిబ్బందినంతా 5 సంవత్సరాలలో తయారు చేయవచ్చును. రాష్ట్రంలోనున్న ట్రెయినింగు పాఠశాలలన్నీ ఆకాలంలో యీ పద్ధతికి మారిపోగలవు. వచ్చే ఏడాదిలో 34 మూల విద్యా (బేసిక) శిక్షణకేంద్రాలు తెరచెదము" అని విద్యామంత్రి శ్రీ అవినాశిలింగం చెట్టిగారు నిన్న లేడీ వెల్లింగ్టన్ ట్రెయినింగు కాలేజీలో చేసికు ఎడ్యుకేషను బ్లాకు ప్రారంభోపన్యాసమునందు నుడివిరి. ప్రభుత్వంవారి నూతన విధానానికి నేటి కార్యక్రమ మొక ముందడుగనిరి.

"మూల విద్యావిధానంయొక్క ముఖ్యోద్దేశము విద్యార్థులందరిని కార్మికులుగ నుపనివారుగ తయారుచేయడమని పొరబడరాదు. వృత్తులను విద్యాబోధ కనువుగా ఉపయోగించుటే దీని యుద్దేశము. మన జాతీయ నాయకుడు సూచించిన యీ విధానమును ఉపాధ్యాయులు, విద్యాక్షేత్రలందరు బాగున పరికించి గ్రహించవలె. వివిధ చేతిపనులను సమర్థతతో నిర్వహించునట్లు విద్యార్థులకు శిక్షణయొసంగి, సమర్థత ఆలవరుచుకొనుటే ముఖ్యలక్ష్యంగా చేయాలి. అపుడే మనజాతియొక్క నిర్మాణశక్తి వృద్ధిపొందగలదు.

"మూలవిద్యా సిద్ధాంతములు ప్రపంచమంతా ఆమోదించెను. అమెరికా, ఇంగ్లాండులందుగూడ విద్యాసంస్థలందు వృత్తివిద్యలు నేర్పుటవసరమని గుర్తించబడెను. ఈ వృత్తులును, అందు లభ్యమైన వస్తువులుగూడ మానవ జాతీయ జీవనమునకు ఉపయోగపడునట్టివిగా నుండావి. విద్యా సంస్థలందే యిట్టి వృత్తి విద్యలు నేర్పినచో కాయకష్టపు పనికి మెదడు పనికిగల వ్యత్యాసం నిమ్నోన్నతభావం తొలగిపోయి, రెండింటికి సమాన గౌరవం ఏర్పడగలదు.

"ఈ విద్యావిధానమునకు ముందుగ ఉపాధ్యాయులను తయారు చేయాలి. ఈ యేడు తయారగుచున్నవారు వచ్చేయేడు 34 ట్రెయినింగ కేంద్రాలు తెరచుటకు సరిపోవుదురు. ఉపాధ్యాయులతోబాటు ఇన్స్పెక్టరులనుగూడ తయారు చేయాలి. ఈ యేడు జిల్లా విద్యాశాఖాధికారులనంతి గజిటెడు ఆఫీసరులకూడ యీ శిక్షణ పొందుచున్నారు. విశ్వవిద్యాలయంవారు గూడ బి. టి. తరగతిని చేసికు విద్యావిధానానికి అనుగుణ్యంగా మార్చుటకు యోచిస్తున్నారు. వచ్చే యేడు యీ కాలేజీయందు, సయిదాపేటయందుకూడ యీ శిక్షణప్రారంభింపబడగలదు." అని మంత్రిగారు నుడివిరి.

గాజుల్లంక కొట్లాట

మచిలీపట్నం, డిశంబరు 10: శ్రీ కొడాలి ఆంజనేయులుగారు ఇట్లు వ్రాయుచున్నారు:

గాజుల లంకలో జరిగిన కొట్లాట కమ్యూనిస్టులకూ కాంగ్రెసు వారులకూ కాదు — అక్కడ జమీందారు పక్షం రైతులకూ తదితర రైతులకూ జరిగిన కొట్లాట. యీ విధంగా చిత్రించబడడం విచారకరం.

మరణించిన మనిషి జమీందారు పక్షమునకు ప్రతికూల పక్షంమనిషి. కొట్టిన వారు జమీందారు పక్షంవారు. జమీందారు పక్షంవారిని కాంగ్రెసు వారుగాను, వారి వ్యతిరేక పక్షంవారిని కమ్యూనిస్టులుగాను చిత్రించడం పరిపాటి అయింది. విశేషమేమి సత్యాన్ని సరిగా గ్రహించక వ్రాస్తూ ఉంటేవచ్చును. కాని పాఠకులు గ్రహ పక్షపాతం లేకుండా ఉండడానికి అక్కడి పరిస్థితులు చాలాసరకు తెలిసిన నేను వ్రాయలసి వచ్చింది.

వివాహము

కాకినాడ, డిసెంబరు 10: శ్రీ మొసలికంటి తిరుమలరావుగారి ప్రథమ పుత్రిక చి॥ సౌ॥ శాంతకు, రిటైర్డు జడ్జి శ్రీ ఎం. బి. హయగ్రీవరావుగారి జ్యేష్ఠపుత్రుడు చి॥ వెంకట రమణారావు పంతులుకు నిన్నరాత్రి కాకినాడలో వివాహము జరిగెను. వివాహమునకు కళా వెంకట్రావుగారు, స్థానిక ఉద్యోగ ఉద్యోగేతరులు చాలమంది విచ్చేసిరి. గవర్నర్ జనరలు సి. రాజగోపాలాచారి, సంతానం, ఖుర్షీద్ లాల్, వి. ఆర్. రెడ్డి వి. వి. గిరి, అవినాశిలింగం చెట్టి, బక్షి టేకుచంద్ గార్లు మొదలగు ప్రముఖుల వద్దనుంచి ఆశీస్సులు వచ్చెను.

గ్రామ సమస్యలు

ఆదివారం, సోమవారం, 12, 13 తేదీలు, సాయంత్రం 6 గంటలకు పర్వం ట్యాపీండియా సినిమాలో అవరణలో శ్రీ సూరంపూడి శ్రీరామారావుగారు గ్రామ సమస్యలనుగురించి యుపన్యసింతురు.

చేనేతవస్త్రాలపై మతి విషేధం తొలగాలి

మదరాసు సభా తీర్మానాలు

మదరాసు, డిసెంబరు 12: చేనేత వస్త్రాలపై కంట్రోలు, పాకిస్థానమునకు విదేశాలకు ఎగుమతి నిషేధము తొలగించాలని ప్రభుత్వంవారినికోరుచు నిన్న సెంట్ మేరీసు హాలులో జరిగిన చేనేత వస్త్ర వ్యాపారస్తుల సభయందు దృష్టిగత వహించిన ఎం. ఎ. నజీరు ఎం. ఎల్. ఎ., గారు, ప్రారంభకులను డా॥ ఆ. లక్ష్మణ స్వామి మొదలియారు, ఆర్. సూర్యనారాయణ ఎం. ఎల్. ఎ. గారు గంభీరోపన్యాసములు గావించిరి. సుమారు 500 మంది ప్రతినిధులు సభకు హాజరయ్యిరి.

ఎం. ఎస్. ఎ. రహీంగారు స్వాగతోపన్యాసము నొసంగినాక, డా॥ పస్ ఆ.ల. మొదలియారుగారు, వ్యవసాయం తరువాతి యీ రాష్ట్రంలో చేనేత పరిశ్రమ రేయే ముఖ్యమయిన దనియు, ఆ పనియందున్న వారి సరకు చెల్లకుండ చేయుట చాల అయోగ్యమయిన పనియనియు, నీడు మన ప్రభుత్వంవారి విధానం మంత్రులందరి సమష్టివిధానంకాక, ప్రత్యేకంగా ఏమంత్రియొక్క వ్యక్తిగతాభిప్రాయాన్ని అనుసరించి యున్నదనియు, యిటువంటి ముఖ్య విషయాలు నిర్ణయించునపుడు, ప్రభుత్వంవారు తమ ఉద్యోగుల సలహాపైనే ఆధారపడక నిపుణుల సంఘం (ట్రెయిను ట్రస్టు) పై నాధారపడుట మంచిదని, సూచించిరి. అధ్యక్షులు తమ ఉపన్యాసమందు, మిల్లు వస్త్రాల ఎగుమతి 17% వంతు విదేశాలకు జరుగుచుండ చేనేత వస్త్రాలు 2% వంతు మాత్రం పోవుచున్నది.

పాకిస్తానుతో కరాచి ఒడంబడిక ప్రకారం ప్రత్తికి బదులు చేనేత వస్త్రాలు మన ప్రభుత్వంవారు పంపుచున్నందు, వ్యాపారం బాగా సాగలేదు. కనుక యీ విధానము పద్ధతి మార్చి, ప్రత్తి లేకుండా డబ్బుకే వస్త్రాలు పంపే ఏర్పాటు చేయాలని సూచించిరి. ఎగుమతులు నిలచిపోయినందున, వేలకొద్ది కుటుంబాలకు తిండి లేకుండా పోయిందని తాను బొంబాయిలో కమిషనరు టి. శివశంకరంగారికి చెప్పగా, కేంద్రప్రభుత్వానికి తంతియిచ్చితిను ఏర్పాటులు చేయుదునని చెప్పిరని, నుజీదుగారు తెలిపిరి.

గిరాకీయున్న విదేశాలకు మన చేనేత సరకు ఎగుమతి చేయుటకు అనుమతించాలని ఆర్. సూర్యనారాయణగారు సూచించిరి. డా॥ అలగప్ప చెట్టి, ఎస్. ఎస్. రదాచారి, హమీదుఖాను, రజాఖాను గార్లు పన్యశించిన పిదప్పు సభలో తీర్మానాలు ఏంగ్రేసంగా ఆమోదించబడినవి.

వస్త్రవ్యాపారస్తులు ఏ దేశానికైనా తమసరకు ఎగుమతిచేయుటకు అనుమతించాలని, సహకారసంఘాల నూలుపంపకం తమ సభ్యులకుమాత్రమే చేయాలని, బర్మా ప్రభుత్వం తన విధానం మార్చుకొనేవరకు బర్మాకు ఎగుమతికోటా యితరదేశాలకు పంచేందుకు ఏర్పాటుచేయాలని, చేనేత వస్త్రాలన్ని ఒకేతరగతిగా ఎగుమతి నియమాల సందర్భంలో నిర్ణయించాలని, ప్రభుత్వం నియమించు సంఘాలలో చేనేతపరిశ్రమకు తగినప్రాతినిధ్యం యివ్వాలనికోరుచు తీర్మానించబడెను.

పరిశ్రమలోగల ప్రతిబంధకాలను తొలగించుటకు 11 నరు సభ్యులుగల కార్యాచరణసంఘం నియమించబడెను.

కమ్యూనిస్టుల విడుదల

రాజోలు, డిసెంబరు 10: అంతర్వేది పాలెం కాపురస్తుడు అల్లూరి కృష్ణంరాజు వగైరా 11 మంది సంలిట్లపై కమ్యూనిస్టు దండాలుపాతి, కమ్యూనిస్టు పాటలు పాడుచూ చేలలో పరిపోయుచుండగా నవంబరు 29-న పోలీసువారిని అరెస్టుచేసి రిమాండునందుంచిరి. నిన్నటివరకూ పోలీసువారు వారిపై చార్జిషీటు దాఖలు చేయనందువల్ల మేజిస్ట్రేటుగారు, నిందితులవద్ద పూచీకత్తులు తీసికొని అందరు 23-న తిరిగి కోర్టుకు హాజరు కావలెనని చెప్పి వారిని విడుదల చేసిరి.

కోట నారాయణ పోలీసులకు లోబడుట

జగ్గయ్యపేట, డిసెంబరు 10: నిజాం ఇలాకా హుజూరునగరు కాపురస్తుడు కోట నారాయణ అనే కమ్యూనిస్టు మొన్నను ఆ ప్రాంతాన్ని నిజాం పోలీసులకు లోబడినాడు. వారం రోజుల క్రితము పోలీసులు అతనిభార్యను అరెస్టు చేసిరి. ఇతడు ఎన్కౌంటరు సత్యాలకు కారకుడని ప్రజలు భయపడుచున్నారు. తమ పోలీసు బారు, పోలీసు అధికారులు అతనిని అంపకుండా చూసుటకు అవకాశము కలిగించుమన్నారు.

బళ్లారి జడ్జి

చాలచంద్రరావును ఐ. సి. ఎస్. గారు, బళ్లారి జిల్లాజడ్జిగ నియమింపబడిరి.

హైదరాబాద్‌లో అదికాహారోత్పత్తి

అవకాశాలనుగురించి ప్రభుత్వోద్యోగుల చర్చ

హైదరాబాద్, డిసెంబరు 10: హైదరాబాద్ ప్రభుత్వ రెవెన్యూ, సప్లయి, వ్యవసాయ, గ్రామపునర్నిర్మాణశాఖల ఉద్యోగులు సమావేశమై సంస్థానంలో ఆహారోత్పత్తిని పెంపొందించుటకు గల అవకాశములను గురించి చర్చించిరి. సమావేశమునకు భారత ప్రభుత్వ వ్యవసాయ శాఖ అధికారి మాయాదాస్, మిలిటరీ ప్రభుత్వ వ్యవసాయశాఖ మంత్రి నవాబ్ జైన్‌యార్ జంగ్ బహదూర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి రామచంద్రరావు, సప్లయి శాఖ కార్యదర్శి విద్యాసాగర్, గ్రామపునర్నిర్మాణశాఖ కార్యదర్శి రామలాల్ గార్లు హాజరైరి. సెప్టెంబరులో ఢిల్లీలో జరిగిన వ్యవసాయశాఖా మంత్రుల సమావేశంలో చేయబడిన తీర్మానముల మేరకు సంస్థానంలో ఆహారోత్పత్తిని అభివృద్ధి చేయుటకు గల పద్ధతులనుసరించి సమావేశం చర్చ జరిపినట్లు తెలియుచున్నది. సంస్థానంలో అధికాహారోత్పత్తికిగాను పంచవర్ష ప్రణాళిక ఒకటి వ్యవసాయమునకు సంబంధించిన వివిధ శాఖలచే తయారు చేయబడియున్నది.

మాయాదాస్ గారు యింతకు ముందు ప్రధాన సివిల్ పరిపాలనాధికారితో సంప్రతింపులు జరిపిరి. వారు రేపు నిజాం సాగర్ చూసి, ఆదివారంనాటికి ఢిల్లీ వెళ్లెదరని తెలియుచున్నది.

ఆహారోత్పత్తి అధికంచేయుటకు యత్నం

సంస్థానంలో ఆహారపదార్థాలఉత్పత్తి అధికముచేయుటకుగాను, 2,75 వేల ఎకరములభూమిని సాగుక్రిందికి తెచ్చుటకు ఉద్దేశింపబడిన నిజాం సాగరం చెరువు స్కీము ఎందుకు విఫలమైనదో కనుగొనుటకు దర్యాప్తు ప్రారంభమైనది. ఈ చెరువు క్రింద క్రొత్త భూములను పల్లపు సాగుబడికి తెచ్చుటకును, మెట్టపంటలు పండించు గ్రామములను, మాగాణిపంటలు పండించుటకు ప్రోత్సహించుటకును ఉద్దేశించుచున్నారు.

గత కొలది వారములలో 200 వాగన్ల వివిధ పదార్థములు, వస్తువులు, యంత్రపరికరములు సంస్థానమునకు చేరినవి. సిమెంటు, విల్లువస్తువులు కూడ రోజూ వచ్చుచున్నవి. ఆహార పదార్థములు అందరికి సమముగా అందునట్లు చేయుటకుగాను భారత ప్రభుత్వ పద్ధతులలో రేషనింగు కంట్రోళ్ళు ఇంకా అమలు జరుపుటకు నిశ్చయింపబడెను.

పునరావాస సౌకర్యములు

రజాకార్ల దుండగముల మూలమున ఇళ్ళు వాకిళ్ళు వదలిపెట్టి పోయిన సుమారు 5 లక్షల హిందువులకు సంస్థానములో పునరావాస సౌకర్యములు కలిగించు కృషి క్రమరీతిగ జరుగుచున్నది. ఈ సందర్భమున, ఋణములు ఇచ్చుటకు 40 లక్షలు, అవుసరము వెంబడి ఖర్చుచేయుటకు 10 లక్షలు 16 జిల్లాలయందలి పౌర పరిపాలకుల అధీనమునందుంచు ఏర్పాటు జరిగినది. ఇళ్ళు బాగుచేసుకొనవలసినవారికి, తిరిగి నిర్మించుకొనవలసినవారికి, పనుపులు, వ్యవసాయ పరికరములు వలసినవారికి ప్రభుత్వం సహాయము చేయుచున్నది.

లాయకాలీ హయాములో ఇతరప్రాంతములనుండి సంస్థానములోనికి వచ్చిన 12 లక్షల ముస్లిములలో 5 వేల మందిని వారి వారి స్వస్థలములకు పంపివేయుటకు ఏర్పాట్లుజరుగుచున్నవి.

హిందూమహాసభ కార్యదర్శి ఆగమనం

హైదరాబాద్, డిసెంబరు 10: అఖిల భారత హిందూమహాసభ ప్రధాన కార్యదర్శి అమృతోపలహారీ నేడు హైద్రాబాద్ వచ్చెను. ఆయన యిక్కడ 5 రోజులుండును. సంస్థాన పరిస్థితులను స్వయంగా తెలుసుకొనుటకుగాను జిల్లాలలో పర్యటించిన పిమ్మట లహారీగారు మిలిటరీ గవర్నరును 14 న కలుసుకొందురు.

హైదరాబాద్ హిందూసభ అధ్యక్షుడు వై. డి. జోషి తమసభ విధానమునుగురించి యిట్లు చెప్పెను. "హైదరాబాద్‌లో రాజ్యాంగ పరిషత్తు అవసరములేదు. భారత రాజ్యాంగ పరిషత్తువారిచే తయారుచేయబడిన రాజ్యాంగమునే కొద్ది సవరణలతో హైదరాబాద్‌కు అనువర్తింప చేయవచ్చును సంస్థానము భాషా ప్రాంతాలుగా విడగొట్టి ప్రక్కనున్న యూనియన్ రాష్ట్రాలలో చేర్చివేయవలెనని సంస్థాన హిందూసభ అభిమతము."

మోటారుసైకిలు ప్రమాదం

టి. ఆర్. రాజకుమారి (సినీమాతార) సోనాబాయి వేరొకబాలుని మోటారుసైకిలుపై కెక్కించుకొని మాంటురోడుపై శనివారం ఉదయం పోవుచుండగ, ఎదురుగా లారీతో ఢీకొని, రాజు పేట ఆస్పత్రిలో ప్రమాదాస్థితయందున్నాడు.

పోలీసు బందోబస్తు

తొలగించుట క్షేమంకాదని సంస్థానకాంగ్రెస్‌వారి ప్రకటన

ఖమ్మంమెట్టు, డిసెంబరు 10: నవంబరు 5-న తక్కెళ్లపాడులో గెంటేల సీతారామారావు, 29-న ఇందుసుపల్లె గ్రామంలో కొమర్రాజు వెంకట్రాయుడు, మరొకరు కమ్యూనిస్టులచే హత్య చేయబడిన సంగతి తెలిసినదే. మద్రాసు ప్రభుత్వ ప్రజారక్షణ చట్టమునకు అనుకూలముగ నుండి, అధికారులతో సహకరించుటయే వీరిట్లు హత్యచేయబడుటకు కారణమున్నది స్పష్టము. ఈ గ్రామములలో ఇక కమ్యూనిస్టుభూతుకములు జరుగవని భావించి ప్రభుత్వమిచ్చుటి పోలీసు బందోబస్తు తొలగించుచున్నట్లు తెలియవచ్చినది. ఇది కేవలం అవివేకం అనకతప్పదు. పోలీసు-అధికార్ల పథకములు కమ్యూనిస్టులను నిర్బంధించుటకు ఉపయోగించినను, కాని ఈలోగా ప్రజలకు రక్షణ లేకుండాపోయి, మరికొంతమంది ప్రాణములకు ముప్పు కలుగును. ఈ గ్రామములలో ఇంకనునిజాం కాంగ్రెసులు, సంస్థానకాంగ్రెస్ పక్షమున-పని చేయువారు ఉన్నారు. కనుక ప్రభుత్వము ఈ గ్రామములనుండి పోలీసు బందోబస్తును తొలగించవద్దని కోరుచున్నాము. అని గెంటేల ఉపేంద్రరావు, కొమర్రాజు సత్యనారాయణరావుగార్లు వ్రాసిరి.

బియ్యం దిగుమతి

ఎస్. ఎస్. కొరియా, నౌక బర్మా నుండి 997 టన్నులు బియ్యం 9 వ తేదీ మదరాసులో దించినది. అందు 747 టన్నులు మదరాసు ప్రభుత్వంవారికి, మిగిలినవి మైసూరు ప్రభుత్వానికి ఒసంగబడును.

రాజపుత్రస్థాన సంస్థానముల ఏకీకరణము

జయపూరు, డిసెంబరు 10: రాజపుత్రస్థానముల సంస్థానముల ఏకీకరణము విషయమై రాయబారములు బాగా సాగుచున్నవని తెలియుచున్నది.

భవిష్యత్ రాష్ట్రీయ అంగ నిర్మాణమును నిర్ణయించునప్పుడు రాజపుత్రస్థాన రాష్ట్రీయ కాంగ్రెస్ కమిటీవారు పి. సి. సి. వర్కింగ్ కమిటీలతోను, ఏ. ఐ. సి. సి. పార్లమెంటరీ బోర్డుతోను, రాష్ట్రీయ కాంగ్రెస్‌తోను సమాలోచనలు జరిపెదరని రా. రా. కా. కమిటీ అధ్యక్షుడు శ్రీ గోకులభాయ్ భట్టుగారు నేడు ఒక ప్రకటనలో చెప్పిరి. ఆ. ప్రె.

పూంపావై (అరవము)

మెసర్స్ ఉదయభాను చిత్రపట్, జి. టి. మద్రాసువారికి ఆంధ్ర, దత్తిండలములకు మాచే యివ్వబడిన పై చిత్రము యొక్క డిస్ట్రిబ్యూషన్ హక్కులు 28-11-48 తేదితో తీరినవి.

ఇకనుండి ప్రదర్శనములన్నిగా మద్రాసు బ్రాంచివారితో సంప్రదించండి.

కందన్ అండ్ కంపెనీ,
53, జనరల్ పాటర్సు రోడ్డు,
మౌంట్ రోడ్డు - మదరాసు.

కందన్ అండ్ కంపెనీ,
హెడ్డాఫీసు: పోస్టు బాక్సు 140,
కోయంబత్తూరు.

మోటార్లు కలవారికి సేవయే మా ఆశయము

మీరు మొదటి రకపు డ్రైవరుగా నుండగోరుదురా?

అవును తప్పకుండా — అయితే పెట్రోలు పొదుపును గురించిన ప్రశ్నకు ప్రయత్నించి సరియగు సమాధానము చెప్పండి.

పెట్రోలు పొదుపు: దిగువాలున పోతున్నప్పుడు పెట్రోలును పొదుపు చెయ్యాలంటే మీరు—

A ఇంజన్‌ను ఆపేసి గేరును తటస్థములో నుంచెదరా?
B ఇంజన్‌ను ఆపేసి పైగేరులోనే యుంచెదరా?
C ఇంజన్‌ను ఆపేసి క్లచ్ పెడలును వంచియే యుంచెదరా?



ఇంజన్‌ను ఆపేసి గేరును తటస్థములోనుంచుటకు కలిసిరు కమూడాము. పెట్రోలును పొదుపు చేయుటకు యింతవన్న ఉత్తమ మార్గములున్నవని మొదటి రకపు డ్రైవరుకు తెలుసును. ఉదాహరణకు: పోటీపరిధుండుల, గేరును పూర్తిగుండుల, కూపా ప్రయాణముబ చేయుచుండుల, మీ గానును తక్కువగా పోకు విధిరిరోతుంయల.



డ్రైవరునూ మీకు ఎంత తెలివిగలదైనా, వైదుష్యమునూ యుమ్మను తక్కువగా ఉండిని, నడుపుల చాలకపు వుంచి టైర్లపై అధారపడియుండునని మీరు చెప్పివేయకండి. . . .

ఇండియా సూపర్ టైరు

ఇండియా టైర్ & రబ్బర్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.

వర్తకుని మాటగౌరవాన్ని వైద్యుని సలహా విలువను ఆయుర్వేదవైద్యమణితను పిల్లల కారోగ్యాన్ని పెద్దల కానందాన్ని గలిగించేది. జె. డబ్ల్యు. డి పోవారి టైప్ టానిక్. 1.4½. 8. ఔన్సుల పేకింగులలో అన్నిచోట్లా అమ్మెదరు.

వర్తకులకు విక్రయదారులు
వి. యస్. సుబ్బారావు & సన్సు, HO కాకినాడ
బ్రాంచులు: బెజవాడ, విజయనగరం, రాజమండ్రి

'అగ్రరాజ్యకలహాలతోనే పుణ్యకాలం పూర్తి అయినది'

ప్రపంచసమితి వార్షికసభ సమాప్తం: ఆస్ట్రేలియా ప్రతినిధి ఇవాట్ విమర్శ

12 వారాలపాటు జరిగినపారిస్‌సమావేశసమీక్ష

పారిస్, డిసెంబరు 11: ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం 12 వారాల అనంతరం నేటితో ముగిసింది. 12 వారాల అంధ్రక్షిభమణ అనంతరం సాధించినది శూన్యం. పరిష్కరించవలసిన అనేక సమస్యలను నిర్ణయ రహితంగా విడిచిపెట్టింది. ఈ సంవత్సరం సంభవించిన కల్లోలాన్ని నివారించాలంటే సమితిలో సమావేశ కార్యక్రమ విధానాన్ని సంస్కరించకతప్పదనే అభిప్రాయం సభ్యులలో దృఢతరమయిందని రాయిటరు విలేఖరి వ్రాస్తున్నాడు.

సమావేశాధ్యక్షుడు డా॥ హెర్బర్టు ఇవాట్ నేడు పత్రికా సమావేశంలో ప్రసంగించుచూ పారిస్ సమావేశం అగ్రరాజ్యాల కలహ వాతావరణలోపడి కొట్టుకుపోయిందన్నాడు.

సమావేశం ఆరంభమైనప్పటి నుండి అగ్రరాజ్యాలు పట్టుగా అనుసరించిన బెర్లిన్ కలహవేడుగాలు సమావేశాంతానికి కొంచెం తెలిసిపోయినవి.

సమావేశం క్రియలో సాధించినది అత్యల్పం.

ముఖ్య ఫలితాలు: 1. అణుశక్తిపై అంతర్జాతీయ సంస్థచే నియమబద్ధం చేయుటకుగాను బొత్తిగా ఆశలేనప్పటికీ కమిషన్‌కు మరొక సంవత్సరం ప్రాణంపోశారు. 2. ప్రపంచ చరిత్రలో ప్రప్రథమంగా మానవ స్రాధిమిక స్వాతంత్ర్యాశాసనం రచించబడింది. అయితే నాగరికతపై భవిష్యత్తులో ఈ పత్రానికిట్టిస్థానం లభిస్తుందో ఇప్పుడు గుర్తించడం అసాధ్యం. 3. సమాజ విధ్వంసాన్ని నేరంకింద పరిగణించే ఒక సర్వరాజ్య ఒడంబడిక తయారైనది. ఇంక సభ్యరాజ్యాల ఆమోదం సంతకాలు తరువాయి. అంతర్జాతీయ న్యాయశాసనంలో ఇది ముఖ్యఘట్టమని చెప్పవచ్చును. 4. పాలస్తీనాలో శాంతి సాధనకుగాను ఒక రాయబారసంఘం నియమించబడినది. అయితే సంధిపత్రం తయారుచేసే బాధ్యతను గ్రహించుటకు సమితి నిరాకరించింది. రి. సోవియట్ గర్జదేశాల తీవ్రప్రతిఘటనను నిర్లక్ష్యంచేసి బాల్కన్, కొరియన్ కమిషన్లను మరొక సంవత్సరం పనిచేయాలని నిర్ణయించింది.

సమావేశం ముఖ్యంగా పరిష్కరించవలసిన ఇటాలియన్ వలస సమస్యను మాత్రం ఇతర కార్యక్రమాల మూలకు నెట్టివేసింది. వచ్చే ఏప్రిల్‌లో అర్ధసంవత్సర సమావేశం న్యూయార్కులో జరుగునప్పుడు అది ముఖ్య చర్చ విషయం కాగలదు.

దీనిల్ల సమితి కార్యక్రమ విధానాన్ని సంస్కరించక తప్పదని సభ్యులలో ఒక అభిప్రాయం స్థిరపడిపోయింది. సమావేశ కార్యక్రమం మరీ దీర్ఘంగా వుందనీ, చర్చలు ఉపన్యాసాలలో చెప్పినదే తిరిగి చెప్పడం, సందర్భశుద్ధిలేకుండా ఆవేశపూరితమైన ఉపన్యాసాలిచ్చడంవల్ల యెంతో కాలం వ్యర్థమైపోయిందనీ సభ్యుల విమర్శలలో ముఖ్యమైనవి. ఈ కల్లోలం నివారించడానికి కార్యక్రమ నిర్వహణ నియమములను సవరణ చేయడానికి ఏప్రిల్ సమావేశంలో ప్రయత్నాలు జరుగగలవని విషయజ్ఞులు తెలుపుతున్నారు.

ప్రస్తుత సమావేశంలో రెండు ముఖ్య లక్షణాలు కనిపించినవి. చిన్నచిన్న రాజ్యాలు స్వతంత్రించి వర్ధిల్లి అగ్రరాజ్యాల పెత్తనాన్ని కొంతి నిరోధించాయి. సోవియట్ ప్రచారంలోని అసంబద్ధం బట్టబయలయింది. రష్యన్ ప్రతినిధి విషిన్స్కీ ఎంత తీవ్రంగా ఉపన్యాసాలిచ్చినప్పటికీ చిన్నరాజ్యాలపట్ల సుముఖత ఏర్పడింది.

ఇట్టి సమితిలో చివరకు వాస్తవంగా మిగిలేది ప్రచారం, వాగ్యుద్ధం తప్ప ఏమీ వుండదని చాలామంది సభ్యులు భావిస్తున్నారు. యూరప్‌లో జరిగిన సమావేశం కల్ల బయటపడినదేమోనేలా అని ప్రశ్నిస్తున్నారు. ఉండనచ్చును. ఇతరదేశాల్లో సమావేశం జరపాలనే అభిప్రాయం బలపడింది.

అధ్యక్షుడు ఇవాట్ అభిప్రాయం

సమావేశ అధ్యక్షుడు డా॥ హెర్బర్ట్ ఇవాట్ నేడు పత్రికా సమావేశంలో ప్రసంగించుచూ, ఐక్యరాజ్యసమితి పారిస్ సమావేశం అగ్రరాజ్యాల కలహవాతావరణలో పడి కొట్టుకుపోయిందన్నాడు. అయితే కాలం వ్యర్థమైనదని నేను భావించడం లేదు. సంవత్సరాల కొలది స్వయంగా రాయబారులు సాధించలేకపోయిన పెద్ద సమస్యలు కొట్టివేతలలో ఐక్యరాజ్యసమితి పరిష్కరించవలెనని ఎవరూ ఆశించకూడదు.

సమావేశం సాధించిన వానిలో అత్యంత ప్రధానమైనవి. మానవస్వాతంత్ర్యానికి సర్వజనామోదం ఒకటి, సమాజ విధ్వంసాలను నేరంగా పరిగణించు అంతర్జాతీయ నిబంధన ఒకటి.

పాలస్తీనా

ముఖ్యంగా పాలస్తీనాలో శాంతిసాధన యత్నం జరిగిం. తరువు భగ్నమైన్న తాత్కాలిక శాంతి ఒడంబడిక నుంచి శాశ్వత శాంతి సమాధానాలను సాధించుటకు యత్నించాం. ఈ లక్ష్యానికై కృషి చేయవలసిన పాలస్తీనా శాంతి రాయబార సంఘానికి ఉత్తరువు లివ్వ దలిచారు. లక్షలాది పాలస్తీనా బాధితులకు, శరణార్థులకు సహాయం చేసే బాధ్యతను సమితిపై నిడుకున్నది.

కొన్ని ప్రధాన రాజకీయ సమస్యలను న్యూయార్కులో ఏప్రిల్ సమావేశంలో పరిష్కరించ వలసిఉన్నది. ఇవి ఇటాలియన్ వలసల భవిష్యత్తు, భద్రతా మండలిలో వోటింపు విధాన స్థిరీకరణ, ఐక్యరాజ్య సమితి రక్షకదళ నిర్మాణం, వార్తా గ్రహణ స్వాతంత్ర్యం మొదలైనవి.

బర్మా ప్రతినిధి తన అభిప్రాయం తెలిపుచూ, అగ్రరాజ్య ప్రతినిధులు విషయాలపై కలహించినప్పటికీ సమితి విడిచిపోవలెనని ఎవరూ కోరకుండుటు ఆశాచిహ్నమని చెప్పాడు.

కాశ్మీరు యుద్ధము

టిత్వాల్, చకోటి ప్రాంతములలో శత్రువుల ఒత్తిడి

న్యూఢిల్లీ, డిసెంబరు 11: గత వారములో భారత సైనికులు కార్గిల్, లేరంగములందు తమ స్థావరములను బలపరుచుకొనుటయందును, రాజౌరీ, మెంధార్, పూంచ్ ప్రాంతములలో శత్రుశేషములను పట్టివేయుట యందును నిమగ్నులైయుండిరని ఇండియా ప్రభుత్వరక్షణశాఖవారు ప్రకటించుచున్నారు. గత వారములో మూడువేల పైచిలుకు ముస్లిములకు పునరావాసములు కల్పింపబడినవి. శత్రువిముక్త ప్రాంతములయందలి ప్రజలకు భారత సైనికులు విశ్వాస మేర్పడునట్లు చేసిరి. ఆ ప్రాంతములలో పనిపాటలు మామూలు స్థితికి వచ్చుచున్నవి.

బాగ్, టిత్వాల్, చకోటీ, మీర్‌పూరు ప్రాంతములలో శత్రువులు తమ సైన్యములను బలపరుచుకొనుచున్నారు టకొద్దీనుండి కార్గిల్, లద్దాక్ లోయయందలి మన స్థావరములపైపుగా శత్రువులు హెచ్చుగా వచ్చుచున్నారు. మన సైనికులకును శత్రుసైనికులకును తీవ్ర సంఘర్షణ జేమియు జరుగనప్పటికి మన స్థావరములపై శత్రువులు నిరంతరముగా తుపాకులు, మోర్టార్లు కాల్చుచుండిరి. పూంచ్, జాంనగర్ ప్రాంతములలోను, టిత్వాల్, చకోటీ రంగములలోను మన స్థావరములను దరిమరుచున్న శత్రుదళములను భారత శతఘ్నికదళములవా రెదుర్కొనిరి. ఈ ప్రాంతములయందలి మన పురోగామి స్థావరములపై శత్రువుల వత్తిడి యిదివరకు వలెనే హెచ్చుగానున్నది. అ. ప్రె.

'అజాద్ కాశ్మీర్' సేనపై స్థానికముస్లింలద్వేషం

పూంచ్, డిసెంబరు 11: పరిహార్దుల పతాకాలు దుర్భేద్యలే మిన్‌ఘర్ ప్రాంతంలో అజాద్ కాశ్మీర్ సైనికులకు, స్థానిక ముస్లిములకు కలతలు ఏర్పడి, అజాద్ కాశ్మీర్ సైన్యమునుండి అనేకులు వెళ్లిపోవుటకు కారణమయినది అని భారత సైన్యములో నున్న పరిశీలకుడు ఒకరు వ్రాసెను. పతాకలు మొదటగా అక్కడికి వచ్చినప్పుడు, ఆస్థులను దోచుకొనుటే గాక, ఉన్న హిందువులను చంపివేయుటలో లేక, ఇస్లాములో చేర్చుటలో చేసిరి. హిందువులకు చెందిన నగలను మొదలైనవాటిని అమ్మి రు 19 లక్షలు సంపాదించిరి. ఇదైన తరువాత ముస్లిముల ఇండ్లపై విరుచుకుపడి, దోచుకొనిరి. వారి స్త్రీలనుకూడ చెరచ సాగిరి. గత ఏప్రిల్‌లో 13 రు ముస్లిం ఆడపిల్లలను ఎత్తుకొనిపోయిరి.

బ్రిటన్ భారతదేశముల భవిష్యత్ సంబంధం

జయపూర్‌లో చర్చకువచ్చు తీర్మానములు: కాంగ్రెస్ కార్యవర్గ సమావేశ అమోదము

న్యూఢిల్లీ, డిసెంబరు 11: కాంగ్రెసు వర్కింగ్ కమిటీవారు నేటి మధ్యాహ్నము నాలుగు గంటల సేపు సభ చేసిరి. సభవారు తాత్కాలికముగా కొన్ని తీర్మానములను అమోదించిరని తెలియుచున్నది. ఈ తీర్మానములు భారతదేశ వైదేశిక విధానమునకును ముఖ్యముగా బ్రిటను, బ్రిటిష్ కామన్‌వెల్త్తు, భారత దేశమునందలి విదేశీయ ప్రాంతములకును, భారత సంస్థానములకును, భారత దేశమునకును మధ్య నుండవలసిన సంబంధములకును, కాంగ్రెస్ లక్ష్యములకును సంబంధించి యున్నవి. ఈ విషయములపై జరిగిన చర్చలో ప్రధాని పండిత నెహ్రూగారు పాల్గొనిరి. ఆయన ఈ తీర్మానములను తిరిగి పరిశీలించి అవసరమైన మార్పులు చేయునని, రేపు కార్యకర్తలు వారు వానికి అంతిమరూప మొసంగెదరని తెలియుచున్నది. రేపు సాయంకాలము ఈ తీర్మానములను విడుదలచేసెదరని అనుకొనుచున్నారు.

వైదేశిక విభాగముపై కాంగ్రెస్ కార్యవర్గసభవారు గావించిన నిర్ణయములు ఇందు విషయమై యిదివరలో పండిత నెహ్రూ గావించిన ప్రకటనల ననుసరించుచున్నవని తెలియుచున్నది. ప్రధాని నెహ్రూగారు తన ప్రకటనలలో ఈక్రింది భావములను వెలిబుచ్చియుండిరి: ప్రపంచశాంతినిపెంపొందించుటకై ఐక్యరాజ్య సమితివారు ప్రకటించిన ప్రణాళికను భారతదేశము అనుసరించును. ప్రపంచశాంతి రక్షణకు కామన్‌వెల్తు ముఖ్యసాధనము. భారతదేశ ఆంతరంగిక, వైదేశిక సర్వస్వాతంత్ర్యము నకు భంగములేకుండా భారతదేశము కామన్‌వెల్తుతో పరస్పర లాభమునకుగాను కలసియుండవలెను.

గాంధిమహాత్ముడు నిర్వాచించిన సిద్ధాంతిమును కాంగ్రెస్ మహాసభ అనుసరించునని లక్ష్యతీర్మానము పునరుద్ఘాటించునని తెలియుచున్నది.

కాంగ్రెస్ కార్యవర్గమువారు రేపు ఆర్థిక కార్యక్రమము, కార్మికసమస్య, కాంగ్రెస్ సంస్థలకును, రాష్ట్రీయప్రభుత్వములకును మధ్య వుండవలసిన సంబంధములనుగూర్చి తీర్మానములు వ్రాయునని తెలియుచున్నది.

కాంగ్రెసుకు నివేదింపవలసిన తీర్మానములు

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీవారు నేటి ఉదయము తిరిగి సమావేశమై జయపూరు కాంగ్రెస్‌మహాసభకు నివేదింపవలసిన తీర్మానముల ముసాయిదాలను రెండుగంటలసేపు చర్చించిరి. ఇండియాప్రభుత్వ కార్మిక శాఖమంత్రి శ్రీ జగజీవన్‌రామ్‌గారు ప్రత్యేకాహ్వానముపై సభకు వచ్చిరి.

అన్ని ముఖ్య నగరములతో తంతి, టెలిఫోను సంబంధములు

న్యూఢిల్లీ, డిసెంబరు 11: భారతదేశమునందలి అన్ని ముఖ్య నగరములతోను జయపూరుకు కాంగ్రెస్ సభాస్థలి యగు గాంధి నగరమునకు టెలీఫోను, టెలిగ్రాఫ్ సంబంధము లేర్పరుపబడినవి. ట్రంకు ఫోను మీద ఒకే కాలమున 7 గురు మాట్లాడుటకును, జయపూరునుండి యితర స్థలములకు, ఇతర స్థలములనుండి జయపూరునకును ఒకే కాలమున రెండు వార్త లిచ్చుటకును ఏర్పాటులు గావింపబడినవి. అ. ప్రె.

భారతదేశములో ఇంజనీర్ల పర్యటనము

తుంగభద్రా, రామపాదసాగర్ ప్రాజెక్టులను వీక్షించెదరు

న్యూఢిల్లీ, డిసెంబరు 11: ప్రముఖులగు దాదాపు నూరుమంది ఇంజనీర్లు, దేశమునందలి అన్నిప్రాంతములకు చెందినవారు ఈ నెల ఆఖరివారములో నాగపురమునందు సమావేశమై అచ్చటినుండి ఒక స్పెషల్ ట్రెయినులో మద్రాసు, మైసూరు, బొంబాయి రాష్ట్రములయందలి ఇరిగేషన్, హైడ్రో ఎలక్ట్రిసిటీ వర్క్సును, ప్రాజెక్టులను దర్శించుటకుగాను 15 రోజులు పర్యటన సల్పెదరు. వీరిలో రాష్ట్రీయ, సంస్థాన ప్రభుత్వముల ఇంజనీర్లు, ప్రయివేటు కంపెనీలక్రింద పనిచేయుచున్న కొద్దిమంది ఇంజనీర్లు వుందురు. వీరు రామపాదసాగర ఆనకట్టస్థలము తుంగభద్రా ప్రాజెక్టు పూండీ ఇరిగేషన్ రిసర్చి స్టేషను ఇంకా మైసూరు, తమిళనాడువందలి ప్రాజెక్టులను వీక్షించెదరు. కేంద్ర ఇరిగేషన్ బోర్డువారు ఈ పర్యటనమును ఏర్పాటు చేసిరి. ఇకముందు ప్రతిసంవత్సరము యిట్టి పర్యటనములను ఏర్పాటుచేసెదరు. ఒక ప్రాంతమునందలి ఇంజనీర్లు యితరప్రాంతముల ప్రాజెక్టుల విషయమై తెలిసికొనుటకు ఈ పర్యటనమును ఏర్పాటు చేసిరి. అ. ప్రె.

లండనులో మెరారు వాణిజ్య కమిషనరు

బెంగళూరు, డిసెంబరు 11: మైసూరు దివాన్ అంతరంగిక కార్యదర్శి శ్రీ టి. వెంకటశివరెడ్డిగారు లండనులో మైసూరు వాణిజ్య కమిషనరుగా నియమింపబడిరి. వీరు కెప్టెన్ బిన్‌స్టెడ్ గారిస్థాన మాక్రమించెదరు. (అ. ప్రె.)

వెయ్యిమందితో చెన్నపురినుండి జయపూర్ స్పెషల్ రైలుప్రయాణం

మదరాసు, డిశంబరు 12: జయపూరు కాంగ్రెసునకు ఈసారి చెన్నరాష్ట్రంప్రతినిధులు మొదటిజట్టు సుమారు 1000 మంది నేడుదయం స్పెషలు రైలులో బోయిరి. మదరాసునుండి సుమారు 500 మంది బయలుదేరిరి. త్రోవలో గూడూరు, నెల్లూరు, ఒంగోలు, తెనాలి బెజవాడలందు మరి కొందరు ఆంధ్రప్రతినిధులు చేరనున్నారు.

శ్రీ కళా వెంకట్రావుగారు, దేవిన్యూ మంత్రి, గౌ॥ వేములు కూర్మయ్యగారు, గ్రామశాఖామంత్రి, శ్రీ బులుసు సాంబమూర్తిగారు, కేంద్రశాసనసభ్యుడు, కామరాజ నాడారు (తమిళ అధ్యక్షుడు) మున్నగు పెద్దలు నేడు బయలుదేరిరి. వారిని సాగనంపుటకు మంత్రి మాధవమీనన, కొన్నిలు అధ్యక్షులు రామకృష్ణరాజు, కర్నూలు శేషకరశాస్త్రి, సి. వి. హెచ్. రావు, మున్నగువారు లక్షేశలు సెంట్రలు స్టేషనుకి వచ్చి బాలమలలు చేసిపంపిరి.

ఎల్లుండి విమానంలో ప్రధానియు, మాధవమీనను, రామకృష్ణంరాజు, మున్నగువారు కాంగ్రెసుకి వెడలనున్నారు. రేపు దయం వేరొక స్పెషలు మదరాసు విడచును. ఈ స్పెషలుగైళ్లు అగ్రాలో నిలచిపోవును. అటనుండి వేరే స్పెషలులో జయపూరు గాంధినగరు పోవాలి.

వైజ్ఞానిక, కళా ప్రదర్శనంలో పాల్గొనుటకు ఆసామీస్ నర్తకులు

గౌహతి, డిసెంబరు 11: ఆసామీస్ జానపద సంగీతములోను, సత్రగూనృత్యములోను, ప్రవీణులైన 30 మంది కాంగ్రెసు సమావేశ సమయమున జరుగనున్న వైజ్ఞానిక, కళా ప్రదర్శనములో పాల్గొనుటకు నేటి సాయంకాలం జయపూరుకు బయలుదేరి వెళ్ళిరి. ఆసామ్ ప్రధాని శ్రీ గోపీనాథ్‌బార్డోలాయ్‌గారి ప్రోత్సాహముపై ఈదళం వెళ్లెను. ఈదళమునకు ప్రభుత్వమువారు కొంత ద్రవ్యసహాయం చేసినను అది అనధికార సంస్థ.

గుజరాతునుండి 1200 మంది జనము

అహమ్మదాబాదు, డిసెంబరు 11: గుజరాతునుండి జయపూరు కాంగ్రెసుకు 1200 మంది ప్రతినిధులును, ప్రేక్షకులను తీసికొనివెళ్లుటకు జిల్లా కాంగ్రెస్‌కమిటీవారు ఏర్పాటు గావించియున్నారు. డిసెంబరు 14, 15 తేదీలలో అహమ్మదాబాదునుండి 6 స్పెషల్ ట్రెయినులు జయపూరుకు బయలుదేరును. అవసరమైనచోట 16 తేదీన యింకా యొక్కవ రైళ్లు బయలుదేరును. ఈ ప్రతినిధులు ప్రేక్షకులు లిరిగివచ్చుటకుగూడ స్పెషల్ ట్రెయిన్లు వుండును. (అ. ప్రె.)

మధురనుండి 30 మంది

మధుర, డిసెంబరు 11: ప్రతినిధులు ప్రేక్షకులు కలిసి 50 మంది కాంగ్రెస్ వారలు భారతి జాతీయమహాసభకు హాజరగుటకుగాను నేడు మధురనుండి జయపూరుకు బయలుదేరి వెళ్లిరి. (అ. ప్రె.)

శాస్త్రపరిశోధనాభివృద్ధి దేశానికి అత్యవసరము

ఆంధ్రవిశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో గవర్నరు బావనగర్ మహారాజా ఉద్బోధ

విశాఖపట్నం, డిసెంబరు 12: ఆంధ్ర విశ్వవిద్యాలయం 22 వ పట్టప్రదానోత్సవం నిన్న సాయంకాలం విశ్వవిద్యాలయ ఆవరణలో చెన్నరాష్ట్ర గవర్నరు అధ్యక్షతన జరిగెను. రాష్ట్ర వర్ధిక మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి ఫిర్యాదు, అభివృద్ధిశాఖ మంత్రి శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం, జమ్మూరు మహారాజాగార్లు హాజరైరి. గవర్నరు సతీమణి భావనగర్ మహారాణిగారు హాజరయ్యెను. కట్టమంచి రామలింగారెడ్డి జాతీయ పారితోషికము శ్రీ అరవిందులకు సమర్పించబడెను. శ్రీ అరవిందులు సమావేశమునకు హాజరుకాకపోవుటచే వారికి పారితోషికము పరోక్షంగా పంపబడెను. గవర్నరుగారు పారితోషికమును ఒసంగుచు "అరవిందులు భారతదేశమునకేగాక యావత్ప్రపంచమునకుకూడ చెందినవారు. ఒకే యుగంలో భారతదేశంలో గాంధిజీ, అరవిందులు అను యిద్దరు మహాపురుషులు జన్మించినారు శ్రీ అరవిందులు మనం సమర్పించుచున్న యీ పారితోషికమును గ్రహించుటకు దయతో అంగీకరించుట మురావహం." అని చెప్పిరి. తర్వాత గవర్నరుగారు 1359 మంది పట్టభద్రులకు పట్టములు ఒసంగిరి. 816 మంది సమావేశమునకు హాజరై పట్టములను స్వయంగా తీసుకొనిరి. మిగిలినవారికి పరోక్షంగా యివ్వబడెను.

శ్రీ సి. ఆర్. రెడ్డిగారు గత సంవత్సరంలో విశ్వవిద్యాలయ అభివృద్ధిని సమీక్షచేయుచు, విశ్వవిద్యాలయ పరిధిలో భవనవిద్యార్థులకుగాను ప్రభుత్వం 2½ లక్షల రూపాయలను మంజూరుచేసినట్లు నేడే ఉత్తరువులు వచ్చినవని చెప్పిరి.

[సి. ఆర్. రెడ్డిగారి వార్షికోపన్యాసం 12-12-48 తేదీ 'ఆంధ్రపత్రిక'లో ప్రచురింపబడినది.]

తర్వాత శ్రీ బి. గోపాలరెడ్డిగారు రకీంద్రనాథ్ టాగూరు కంచు విగ్రహమును ఆవిష్కరించిరి. ఈవిగ్రహము దేవిప్రసాద్ రాయ్ చౌధరిగారిచే తయారుచేయబడెను. రాష్ట్రప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామిరెడ్డియార్ గారు రాకపోవుటచే వారి ఉపన్యాసమును శ్రీ బి. గోపాలరెడ్డిగారు చదివిరి. [రామస్వామి రెడ్డియార్ గారి ఉపన్యాసం నిన్న ప్రచురింప బడినది.]

సమావేశ కార్యక్రమమును ముగించుచు గవర్నరుగారు రిట్టు ప్రకటించిరి:

"గత సంవత్సరం విశ్వవిద్యాలయంలో జరిగిన అభివృద్ధికి శాస్త్రజ్ఞులను, యితర విశ్వవిద్యాలయాధికార్లను అభినందించుచున్నాను. పోతే ఒక విషయాన్ని గురించి నేను చెప్పదలచుకొన్నాను. విశ్వవిద్యాలయంలో శాస్త్రం, పరిశోధన రంగాలలో అభివృద్ధి జరుగవలసియున్నది. గత సంవత్సరం నూతనంగా రెండు ఎం. ఎస్. సి. తరగతులు ప్రారంభించబడినవనీ, త్వరలో యింకను కొన్ని ప్రారంభించ బడగలవనీ చెప్పబడినది. దేశంలో ప్రస్తుతం శాస్త్ర పరిశోధనాభివృద్ధి అత్యవసరమైనది. భారత ప్రభుత్వం యీ విషయాన్ని గుర్తించినది. మన ప్రధానమంత్రి యీ విషయాన్నిగురించి అత్యంత శ్రద్ధ వహించుచుండెను. పూర్వం పట్టభద్రులైనవారు ప్రభుత్వోద్యోగాలలో జొరబడుచుండెడివారు. ప్రభుత్వోద్యోగాలలోకి మేధావంతులే అవసరం. కాని శాస్త్ర విషయాలలో ప్రవీణులైనవారు ప్రభుత్వోద్యోగాలలో చేరినచో వారి ప్రతిభ వృథాయి పోగలదు.

శాస్త్ర విషయాలలో పట్టభద్రులైనవారికి ప్రస్తుతం ప్రభుత్వోద్యోగములలోను బయటకూడ అనేక అవకాశములున్నవి. వారు వీటిని సాధ్యమైనంత ఎక్కువగా ఉపయోగించుకొని దేశము శాస్త్రవిషయములోను, పారిశ్రామికంగాను అభివృద్ధిపొందుటకు కృషిచేయవలసిందని కోరుచున్నాను. శాస్త్ర విషయాలలో పట్టభద్రులై విశ్వవిద్యాలయమును గడచి బయటికిపోవుచున్న వారందరు తమ ప్రతిభను యీదిశగానే ఉపయోగించగలరని విశ్వసించుచున్నాను. భారతదేశంలో పపంచ ప్రఖ్యాతి బడసిన కొంతమంది శాస్త్రవేత్తలు ఉన్నారు. అయితే మన శాస్త్రజ్ఞానం యింకా అభివృద్ధి నొందవలసియున్నది.

విశాఖపట్నంలో గవర్నర్ దంపతులు

విశాఖపట్నం, డిసెంబరు 12: చెన్నరాష్ట్ర గవర్నరు భావనగర్ మహారాజాగారు నిన్న ఉదయం జిల్లాకలెక్టరు జె. బి. ఎల్. షెనాయ్ మొదలువారితో సింధియా నౌకా నిర్మాణాశ్రయమును దర్శించిరి. గవర్నరుగారికి నౌకా నిర్మాణాశ్రయ మానేజరు ఎస్. వంకటాచలంగారు స్వాగతమిచ్చిరి. ప్రస్తుతం నిర్మాణంలో వున్న 'జలప్రకాశ్' నౌకను చూపించిరి. వారికులు గవర్నరుగారికి వందనము సమర్పించిరి. గవర్నరుగారు తర్వాత ఓడరేవు ప్రదేశమును దర్శించిరి. వారికి మేజర్ ఎస్. నంజుండయ్యగారు స్వాగతమిచ్చిరి.

రాష్ట్రగవర్నరు సతీమణి భావనగర్ మహారాణి కలెక్టరుగారి భార్య, అడిషనల్ జిల్లా మాజిస్ట్రేటుగార్లతో కలసి నిన్న ఉదయం కె. జి. ఆస్పత్రి దర్శించిరి. ఆస్పత్రి సూపరింటెండెంటు లెఫ్టినెంట్‌కర్నల్ రామమూర్తిగారు స్వాగతమిచ్చి ఆస్పత్రిలోని వివిధ భాగములను చూపించిరి. మాతా శిశుసంరక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ గైకొనబడుచున్నదని తెలియజేసిరి. గోషా ఆస్పత్రి వద్ద గవర్నరు సతీమణికి డా॥ మిస్. మార్కర్, ఎ. వి. భానోజీరావు సతీమణిగార్లు స్వాగతమిచ్చి ఆస్పత్రిలోని వివిధ వార్డులను చూపించిరి.

గృహపరిశ్రమల సంఘంవద్ద భావనగర్ మహారాణికి సహకారసంస్థల రిజిస్ట్రారు ఎ. వి. సుబ్బారావు, బి. కమలాదేవిగార్లు స్వాగతమిచ్చిరి. మహిళా గృహపరిశ్రమల సహకారసంస్థ పక్షమున బి. కమలాదేవిగారు గవర్నరు సతీమణికి స్వాగతపత్రము సమర్పించిరి. ప్రస్తుతం ప్రభుత్వం యిస్తున్న [illegible] పరిశీలనం అల్పమనీ, దీనిని యింకా పెంచవలెననీ స్వాగతపత్రంలో కోరబడెను. గవర్నరు సతీమణి సమాధాన మిచ్చుచు, గృహపరిశ్రమ సహకారసంస్థలోని మహిళలను అభినందించిరి. రాష్ట్రంలోని యితరజిల్లాలు యీ విషయంలో విశాఖపట్నమును అనుసరించవలసిన విశ్వసించుచున్నవనిరి. తర్వాత గవర్నరుగారు ప్రేమసమాజమును దర్శించి అక్కడి జరుగుచున్న పనిని ప్రశంసించిరి. ప్రేమసమాజంవారు మహారాణికి స్వాగతపత్రము సమర్పించిరి.

కుప్పాంరాజాగారు గవర్నరు గారికి సతీమణికి గతరాత్రి విందొసంగిరి.

గవర్నరుగారు సపరివారంగా నేటి ఉదయం జయపూరు వెళ్లిరి.

సంస్థానకాంగ్రెసువారు కులఢిల్లీ ప్రయాణం

హైదరాబాద్, డిసెంబరు 12: సంస్థానకాంగ్రెస్ నాయకులు డా॥ చెన్నారెడ్డి, మాడపాటి హనుమంతరావు, పి. జి. ఒడూగార్లతో కూడుకొన్న ఒక ప్రత్యేక విమానంలో నిన్న ఢిల్లీ చేరారు. సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి రామానందతీర్థగారు అస్వస్థతగా వుండుటచే ఢిల్లీ జల్లేకపోయిరి. ఈ నాయకులు ఢిల్లీలో భారత ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, ఉపప్రధానమంత్రి సర్దార్ పటేల్, డా॥ పట్టాభి సీతారామయ్య మొదలగు నాయకులను కలిసికొని హైదరాబాద్ వ్యవహారములనుగురించి, ముఖ్యంగా సంస్థానకాంగ్రెసులో ఏర్పడిన చీలికలను గురించి, చర్చలు జరిపెదరని తెలియుచున్నది. సంస్థాన కాంగ్రెస్ వారులలోని విభేదాలు నెహ్రూ, పటేల్‌వంటి భారత నాయకుల సలహాలను గులభంగా పరిష్కరింప బడగలని యిక్కడి విషయజ్ఞులు విశ్వసించుచున్నారు. అధికార సంస్థాన కాంగ్రెస్ సంఘం రాజీకి సిద్ధముగా నున్నదని రామానందతీర్థగారు నిష్పక్షపాతంగా చెప్పుటచే రెండు పక్షముల మధ్యగల విభేదాలు పరిష్కరింప బడగలవని ఒక పరిశీలకుడు చెప్పెను. రెండు సంస్థాన కాంగ్రెస్ సంఘము లుంటుటవలన ప్రజలలో వ్యాపించిన కలజడిని తొలగించుట తక్షణావసరమని పరిశీలకులు భావించుచున్నారు.

ప్రస్తుత క్లిష్టపరిస్థితులలో ఇండియా, హైదరాబాద్‌లను ఎదుర్కొనుచున్న గురుతర కార్యభారము దృష్టియందుంచుకొని రెండు పక్షములు గతిమరచి విస్మరించి సమాన భావనముతో ప్రదర్శించవలెనని పరిశీలకు లనుచున్నారు

చాంగ్‌కైషేక్‌పై అమెరికా పత్తిడి

1 వ పేజీ తరువాయి

ప్రధాని మంత్రివర్గసభ్యులు తాత్కాలిక జాబితాను తయారుచేశారనీ, ఇందులో కూమింటాంగ్ పార్టీలోని వామపక్షముతో సన్నిహిత సంబంధముగల జనరల్ చాంగ్ చి చుంగ్ సూచించిన యైదు మొదలైనవారి పేర్లు వున్నవనీ, వీరు రాజీనామా లనీ తెలియుచున్నది. వీరు రెండు సంవత్సరముల క్రితము జనరల్ మార్షల్ జరిపిన రాయబారములలో పాల్గొన్నారు. ప్రధాని పదవికి వీరిపేర్లను జాబితాలో చేర్చవడనే వార్తలు దృఢపడుట వీరు, హాంకాంగ్‌లోని చాంగ్ కైషేక్ ప్రతికూల వర్గమునకు చెందిన ప్రతినిధులు పది మంది నాంకింగు పతనమైచో చైనా కమ్యూనిస్టు నాయకులతో మిత్ర మంత్రివర్గ స్థాపన విషయమై సంప్రతింపులు జరుపుటకు మంచూరియాలోని హార్బిన్ రేవుకు ప్రయాణమై బయల్దేరుట తెలియుచున్నది. హార్బిన్ రేవులో, ఈ వామపక్షనువారికి, కమ్యూనిస్టుకు పరామర్శనలు సాగుచున్నట్లు కూడ ఇవేవార్తలు తెలుపుచున్నవి. పీకింగ్ నగరము పతనమైనను, చాంగ్ కైషేక్ పదవ్యాతుడైనను మిత్ర మంత్రివర్గ స్థాపనాకాశము గురించిన వార్తలు వినుచున్నారట.

వైట్‌హౌసు మౌనము

వాషింగ్టన్, డిశంబరు 11: కమ్యూనిస్టులతో రాజీ సుకొనవలసినదని చాంగ్ కైషేక్ ద్వారా చైనా ప్రభుత్వమును అమెరికా త్రిప్పి చేయు నున్నదని వార్తలు వైట్‌హౌసు వర్గీకృత నివాసభవనమైన "వైట్‌హౌసు" నుండి ఏ విధమైన వ్యాఖ్యానమూ వెలువడలేదు.

రెండవటెస్టు క్రికెటు

273 పరుగులకు ఇండియాజట్టు 1వ ఇన్నింగ్సు గిసెను

బొంబై, డిశంబరు 12: వెస్టు ఇండీస్ జట్టుకును ఇండియా జట్టుకును జరుగుచున్న రెండవ టెస్టు క్రికెటు ఆటలో ఈ వారాన్ని నాల్గవరోజున ఇండియా జట్టువారు తమ 1 వ ఇన్నింగ్సులో 273 పరుగులకు ఆల్ అవుటయి రి. నిన్న సాయంత్రం మనవారు ఆట ముగిసినపుడు 6 గురికి 150 పరుగులు గాంచి యుండిరి.



501 సబ్బుతో ఉతుకబడినది.

దీ కాశా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్.



జిల్లారిజిల్లా:
సేఠ్ ప్రేంరాజ్ పృథ్వీరాజ్
బల్‌డువా సి. బి. బళ్ళారి.
మాన్యుఫాక్చరర్లు:
ది మాచ్ కార్పొరేషన్ ఆఫ్ మద్రాస్, శివకాశి. (యస్.ఐ.రైల్వే.)

ఆయుర్వేదయోగముక్తావళి

గ్రంథకర్త - పండిత శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు

ఇందులో, కషాయాలూ, చూర్ణాలూ, ఘృతాలూ, తైలాలూ, లేహ్యాలూ, కజ్జలి, వంట పొషధాలూ, ఆసవారిష్టాలూ - వీటికి సంబంధించిన ముఖ్యయోగా లన్నీ కూర్చబడ్డాయి. ప్రతీ పొషధానికీ విద్వద్వైద్యులు వాడే ఒక్కొక్క యోగమే పొందుపరచబడ్డది. శ్రీ శాస్త్రిగారు, తమ గంధర్వ ఫార్మసీలో 30 సంగా ఆర్జించిన అనుభవము అంతా యిందులో క్రోడీకరించారు. 300 పేజీలు. క్యాలికో బైండు. వెల రు 4-0-0. అన్ని బుక్ షాపులలో దొరకును. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

జీవితములోని గొప్ప సమయములో...

మీగుబ్బుము గెలిచింది! భయముతీరి మీవిజయాశ్వమును తీసుకవెళ్లుచున్నారు. బ్లూ గిలెట్ బ్లేడ్లతో క్షౌరముచేసుకొనుటచే బాగాఅందంగాకనుపిస్తున్నారు. యీ బ్లేడ్లు ప్రశస్తమైనవి పరియు పోను పోను ఖర్చుగూడాతగ్గిపోతుంది. మీజీవితములోని యీ గొప్పసమయములోను, తదితరసమయములలోను...

మీరు వీటికి కృతజ్ఞులు

బ్లూ గిలెట్ బ్లేడ్లు



14 అణాలకు 5

షుగర్‌కేన్ క్రషింగ్ మిల్

బెంగాల్ బరన్



చిరకాలమునుండి భారతగా వున్న ఉత్తమతరగతి షుగర్ కేన్ క్రషింగ్ మిల్లు తయారుచేయబడుచున్నవి.

బెంగాల్ బరన్ వర్క్స్ లిమిటెడ్,
16/2, చటర్జి హార్ లేన్, హౌరా - Gram : "BEGARON"



Edited, Printed & Published by S. Sambhu Pratasad the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, G. T. Madras.

ఆప్టే గ్వాలియర్ ప్రయాణం

గాంధీజీ హత్యకేసులో డిఫెన్సు వాదం

న్యూఢిల్లీ, డిసెంబరు 11: గాంధీజీ హత్యకేసులో ఆప్టే తరఫు న్యాయవాది మంగల్ గారు తమ వాదమును కొనసాగించుచూ, గాడ్సే ఆప్టేలు బొంబాయినుంచి ఢిల్లీ వెళ్లినతరువాత, ఢిల్లీలో జనవరి 17, 18 తేదీలలో వారేమిచేశారో ప్రాసెక్యూషన్ తెలుపలేదనిరి.

ఇద్దరూ గాంధీజీ ప్రార్థన సమావేశాలలో అసమ్మతి సూచక ప్రదర్శనలు జరుపుటకుగాను వలంటీర్లను చేర్చుటకు శరణార్థుల శిబిరాలకు వెళ్లినారు. గాంధీజీ జనవరి 17, 18, 19 తేదీలలో ప్రార్థన సమావేశాలు జరిపినారో లేదో ప్రాసెక్యూషన్ తెలుపలేదు. గాంధీజీ నిరశనవ్రతమును 18 వ తేదీని విరమించినారు. జనవరి 20 వ తేదీని ప్రార్థనా సమావేశం జరుపగలరని మదన్‌లాల్‌కు ఆరోజునే తెలియవచ్చినట్లు చెప్పినాడు. ఆరోజున బాడ్గే తనకు కనిపించినట్లు ఆప్టే స్టేట్‌మెంటులో తెలిపినాడు.

ప్రదర్శనము జరుపుటకు వీలగునో కాదో యత్నించుటకుగాను ఆరోజు సాయంకాలం బిర్లా భవనంలో కలుసుకొన వలసిందని ఆప్టే బాడ్గేకు చెప్పినాడు. కాని బాడ్గే ఆప్టే ఉంటున్న మెరీనా హోటల్‌లోనేఉండిపోయినాడు. సాయంకాలం బిర్లా భవనానికి అందరూ వెళ్లినారు. బాంబు ప్రేలుడు అనంతరం ఆప్టే టాక్సీపద్దకు వెళ్లి త్వరగా కారు నడపమని తొందరపెట్టి ఉండవచ్చును. కాని అది అతనికి బాంబు ప్రేలుడుతో సంబంధమున్నదని నిరూపించజాలదు. ప్రదర్శనాలు జరుపుటకు వచ్చినవారని ఇట్టి సమయాలలో అనుమానించగలరని భయపడి ఉండవచ్చును. తరువాత బాడ్గే మెరీనా హోటల్‌లో ఆప్టేను కలుసుకొన్నప్పుడు మదన్‌లాల్ అను శరణార్థి బాంబును ప్రేల్చినట్లు ఆప్టేకు తెలిపినాడు. మదన్‌లాల్‌కు తానే గన్ కొనన్ అచ్చును అమ్మినందువల్ల పోలీసులు అరెస్టు చేయగలరని బాడ్గే భయపడినాడు.

జనవరి 20 వ తేదీని ఆప్టే గాడ్సేలు కాన్పూరు వెళ్లినట్లు చెప్పినమాటకు ప్రాసిక్యూషన్ అబద్ధ మనలేదు. తరువాత బొంబాయి వెళ్లి వారిద్దరూ అర్యపథికా క్రమంలో బస చేసినారని ప్రాసిక్యూషన్‌లో చెప్పబడింది. ఆప్టే గాడ్సేలు అక్కడ బస చేయలేదనీ, ఎల్ఫిన్‌స్టన్ హోటల్‌లో బస చేసినారనీ చెప్పినారు. అక్కడ జనవరి 27 వరకూ ఉన్నారు. బొంబాయిలో ఉండగా ఇద్దరూ గాంధీజీ ప్రార్థనా సమావేశంలో ప్రదర్శన జరుపనిశ్చయించుకొన్నారు. కాని వలంటీర్లు వచ్చుటలేదు. గ్వాలియర్‌కు చెందిన డా॥ పర్చూరే ఢిల్లీలో హిందూమహాసభ సమావేశ సందర్భంలో జక్కుప్రదంగా ప్రదర్శనలు జరిపినారు. అందువల్ల వారి వలంటీర్లను తెచ్చుటకు గాడ్సే ఆప్టేలు గ్వాలియర్ వెళ్లినారు. వారు వాలంటీర్ల నిమిత్తం గ్వాలియర్ వెళ్ళడం అసంగతమైన విషయమని ప్రాసిక్యూటర్ వాదించినారు కాని పిస్తోలు కోసం గ్వాలియర్ వెళ్ళినారనుట అంతకంటె అసంగతంగా ఉంది. బొంబాయిలో రివాల్వర్లు సంపాదించుట తనకు సులువని ఆప్టే తెలిపినాడు.

జనవరి 27 న ఆప్టే గాడ్సేలు బొంబాయినుంచి విమానంలో ఢిల్లీ వెళ్ళినారు. ఢిల్లీలో 27 వ తేదీని శరణార్థుల శిబిరాలను దర్శించినారు. ఇదే నిజమైనచోనిరూపించుటకు సాక్షులను తెచ్చి యుంచవలసిందని ప్రాసిక్యూటర్ చెప్పినారు. కాని శరణార్థుల చిరునామాలు తెలియవు. 27 రాత్రి ఇద్దరూ గ్వాలియర్ వెళ్ళినారు.

గ్వాలియర్‌లో డా॥ పర్చూరే ఇంటిలో రివాల్వరును ప్రయోగించి చూపినట్లు సాక్ష్యమిచ్చినది మధుకరకాశే. కాశే సంస్థానోద్యోగులలో చేరినది మొదలు అనగా 1947 మే 19 మొదలు డా॥ పర్చూరే ఇంటికి వెళ్ళనే లేదు. ఆ ఒక్కరోజున వెళ్ళి పిస్తోలు ప్రయోగం చూసినాడనుట నమ్మరాని విషయం. డా॥ పర్చూరే వద్ద తీసుకొన్న స్టేట్‌మెంటులో కూడా కాశే తన ఇంటికి వచ్చినట్లు లేదు.

జనవరి 30 వ తేదీని ఆప్టే ఢిల్లీలో లేడని నిరూపించుటకు డిఫెన్సు పక్షం పాస్లులను తీవలసిన అగత్యం లేదని మంగల్ గారు చెప్పిరి.

ఆప్టే ఆ రోజున బొంబాయిలో ఉన్నట్లు నిరూపించుటకు రైలు టిక్కట్లు, ఒక తంతి టపీసు చూపబడినవి. ఈ టిక్కట్లు రైల్వేగేట్లలో ఉద్యోగులు తీసుకొన్నవనీ వానిని ఆప్టే ఎట్లు తెచ్చినాడో బోధపడుటలేదనీ, వానిని చేర్చుటలో ఉద్దేశం తాను బొంబాయిలో ఉన్నట్లు నిరూపించుకొనుటే ననీ, ఆప్టే ఇట్లు ముందు జాగ్రత్త వహించుటలో అర్థం సేరమును కప్పిపుచ్చుకొనుటే ననీ ప్రాసిక్యూటర్ వాదించినారు. అయితే అటిక్కట్లు దొంగిలింపబడినట్లు కూడా నిరూపించబడలేదు.

ఆప్టే, కర్కారే ఢిల్లీనుంచి 31 వ తేదీని విమానంలో బొంబాయి వచ్చి, ఇక్కడ ఈ టిక్కట్లను చేర్చియుండవచ్చని ప్రాసిక్యూటర్ చెప్పుచున్నారు. కాని వారు అట్లు విమానంలో ప్రయాణం చేసినట్లు నిరూపించలేదు. టిక్కట్లుచేర్చి, బొంబాయిలోనే ఉన్నట్లు నిరూపించుకొనవలెనని ఆప్టే ముందుగానే సిద్ధపడినచో, టిక్కట్లుకొని దగ్గర పెట్టుకొని ప్రయాణం చేయకుండా ఇంటిదగ్గ ఉన్నచో సరిపోయెడిది.

తంతిరసీదునుగురించి మాట్లాడు మంగల్ గారు తంతిని శ్రీమతి మనోరమ సాల్వీ ఆప్టే పక్షంలో వ్రాసినారని చెప్పిరి. అయితే ఆమె ఆప్టే పక్షంలోనే వ్రాసినట్లు ఈ రసీదువల్ల బుజువు కాజాలదనీ, శ్రీమతి సాల్వీచే సాక్ష్యమిప్పించి ఉండవలసిందనీ జడ్జి ఆత్మచరణ్ గారు చెప్పిరి.

మంగల్ గారివాదం ఇంకా ముగియలేదు. సోమవారంనాడు కొనసాగును.

అంతరధినివేశ సమావేశం

రాజకీయ సంఘ కర్తవ్య సమాప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 11: అంతరధినివేశ సమావేశంచే అల్పసంఖ్యాక వర్గాలు మొదలగు సమస్యలను పరిష్కరించుటకు నియమించబడిన రాజకీయ సంఘం నేటి సమావేశంతో కర్తవ్యమునుముగించుకొన్నదని భారత ప్రభుత్వ కామన్వెల్తు వ్యవహారశాఖ ప్రకటించుచున్నది. ఈ సంఘం తయారుచేసిన నివేదికను అంతరధినివేశ సమావేశానికి సోమవారంగాని, మంగళవారంగాని సమర్పించగలరు. సరిహద్దు వివాదాలను పరిష్కరించుటకు నియమించబడిన కమిటీతో నేడు సారధ్య సంఘం సమావేశమై భేదాభిప్రాయాలనుగురించి చర్చించినది. తిరిగి రేపు సమావేశం కాగలదు. స్టోర్సు, ఆర్థిక, విభజన కమిటీలతో కూడా సారధ్యసంఘం నేడు సమావేశమైనది.

న్యూఢిల్లీ, డిసెంబరు 10: న్యూఢిల్లీలో సమావేశమగుచున్న అంతరధినివేశ సమావేశముపై భారతవిదేశాంగశాఖ ఒక ప్రకటనచేసినది. సమావేశమువారు వేర్వేరు విషయములపై నివేదికలు తయారుచేయుటకు నియమింపబడిన 8 ఉపసంఘములు నిర్వర్తించినకార్య మీ విధముగానున్నది.

(1) రాజకీయ ఉపసంఘము నేడుతిరిగి సమావేశమై మరికొంత చర్చించినది. రేపటికిగాని ఇది ఏ నిర్ణయములూ చేయదు.

(2) ఆర్థికసంఘము రెండవసారి నేడు సమావేశమైనది. రేపు ఆఖరిసారి కలిసికొని తమ నివేదికను ప్రధాన సమావేశమున కర్పించును.

(3) స్టోర్సు ఉపసంఘము నివేదికను పూర్తిచేసినది. ప్రధాన సమావేశమునకది సమర్పింపబడకముందు దానిని సారధ్య సంఘము సరిచూచును.

(4) తూర్పు పశ్చిమ బెంగాల్ తూర్పు పశ్చిమ పంజాబ్ లకు మధ్య వచ్చిన విభజనతగాదాలను గూర్చి ఒక ఉపసంఘము తయారు చేసిన నివేదికనుగూడ ముందుగా సారధ్య సంఘము సరిచూచును.

(5) ఇన్సూరెన్సు ఉపసంఘము నిన్న మొదటిసారి కలిసికొన్నది. రేపు నిర్ణయములు జరుగును.

(6) మ్యూజియముల ఉపసంఘము రేపు నివేదికను పూర్తిచేయును.

(7) కొందిశీకుల ఆస్తి ఉపసంఘము 3 సార్లు మొత్తము సమావేశమైనది. నేడు సారధ్యసంఘమును కలిసికొని తమలో వచ్చిన భేదాభిప్రాయములనుగూర్చి చర్చించినది.

(8) సరిహద్దు తగాదాల, సంఘర్షణల ఉపసంఘము నేడు రెండవసారి సమావేశమైనది. రేపు బహుశా సారధ్యసంఘమునది కలిసికొనును.

సారధ్యసంఘము రేపు, ఎల్లుండి సమావేశమై వివిధ నివేదికలను సరిజూచి సోమవారం జరిగే ఆఖరి ప్రధాన సమావేశంలో వానిని సమర్పించును.

సింహళభారతీయుల పౌరస్వత్వపు బిల్లు

కొలంబో, డిసెంబరు 10:—భారతీయుల పౌరస్వత్వపుబిల్లు సింహళశాసన సభలో రెండుసారికూడా ఆమోదింపబడినది. బిల్లుకు అనుకూలురు 52, వ్యతిరేకులు 32.

బొంబై షెరిఫ్

బొంబై, డిసెంబరు 10: 'ఫోరం' పత్రిక ఎడిటర్ జోషింఆఖ్యా బొంబై నగరమునకు 'షెరిఫ్'గా నియమింపబడెను.

ప్రభుత్వోద్యోగులకు రైలు ప్రయాణ సౌకర్యాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 11: 1949 జనవరి 1 వ తేదీనుండి రైలు ప్రయాణికుల సౌకర్యాల భద్రతలను మార్చ నిశ్చయించబడినది. కనుక దానికి అనుగుణముగా ప్రభుత్వోద్యోగులకు ఇచ్చు ప్రయాణ బత్తెముల విషయమైకూడా ప్రభుత్వం కొన్నిమార్పులను ప్రకటించినది. ఈ మార్పుల ననుసరించి, నెలకు 500 రూపాయలకు పైగా సంపాదించు మొదటి గ్రేడ్ ఉద్యోగులకు అప్పర్ క్లాసు (1, 2, తరగతులకు బదులు ఏర్పరచబడు తరగతి) చార్జీల ననుసరించి ప్రయాణబత్తెము లివ్వబడును. రెండు, మూడు గ్రేడ్లకు చెందిన ఉద్యోగులకు ఇంటర్ క్లాస్ చార్జీల ననుసరించి ఇవ్వబడును. మిగిలినవారికి ఆర్డినరీక్లాస్ చార్జీల ననుసరించి ఇవ్వబడును. చార్జీలు, బత్తెములు ఇదివరకు ఎన్నివంతులుండెడివో, ఇక ముందుకూడా అన్నివంతులే ఉండగలవు.

జీతము మొదటిగ్రేడ్ ఉద్యోగుల జీతములతో పోలనప్పటికీ, ఇతర కారణాలతో కొందరు ఉద్యోగులకు మొదటిగ్రేడ్ ఉద్యోగుల బత్తెములిచ్చు పద్ధతి రద్దు చేయబడును. అయితే డిశంబర్ 31 నాటికి వారు పర్మనెంటు ఉద్యోగములు చేస్తుంటే వారికి మొదటి గ్రేడ్ ఉద్యోగములే ఇవ్వబడును. ఈ ఏర్పాట్లు పెనుకటి ఇండియామంత్రి కార్యాలయంలో పని చేసేవారికి కూడా అన్వయించును.

బెంగాల్, అస్సాములలో కొత్త రైలు మార్గాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 11: పశ్చిమ బెంగాల్, అస్సాము రాష్ట్రాలలో కొత్త రైలుమార్గాలను నిర్మించుటకై కేంద్ర రవాణాబోర్డు నిన్న ఢిల్లీలో సమావేశమై చర్చించినది. సమావేశానికి రవాణా మంత్రి గోపాలస్వామి అయ్యంగార్ అధ్యక్షతం వహించెను. అస్సాం, పశ్చిమ బెంగాల్‌ల ప్రధానులు కూడా పాల్గొనిరి.

పశ్చిమ బెంగాల్ పక్షాకాలలో కమర్గంజ్ - అబబూర్‌ఘాట్ (54 మైళ్లు) మార్గమూ, కమర్గంజ్ - బార్సాయ్ (34 మైళ్లు) మార్గమూ ముఖ్యమైనవి. వరి పంటకు పేరుకెక్కిన దినాజ్‌పూర్ జిల్లా బెంగాల్ విభజనలో రెండుగా చీల్చబడినది. ఆ జిల్లా పశ్చిమ ప్రాంతానికి రైలుమార్గం తూర్పు బెంగాల్‌తోనే ఉన్నందువలన ఇప్పుడు ఇబ్బంది ఏర్పడినది. ఈ రెండు మార్గాలను నిర్మించుట వలన మిగిలిన పశ్చిమ బెంగాల్‌తో ఆ జిల్లా పశ్చిమ ప్రాంతానికి సంబంధం ఏర్పడగలదు.

అస్సాంలో దుధ్నీ - దారుగిరి (45 మైళ్లు) రైలుమార్గ పథకాన్ని బోర్డు ఆమోదించినది. ఈ ప్రాంతంలో నున్నగారో కొండలలో గల ఖనిజసంపదను, బొగ్గును వినియోగించేయుటకు ఈ రైలు మార్గం అవసరం. ఇక్కడ బొగ్గు గనుల వలన అస్సాం రైల్వేబొగ్గు కొరకు ఇతర రాష్ట్రాలను కోరకుండా తెప్పించుకోగలదు.

దొంగనోట్లు తయారుచేసిన ముఠా అరెస్టు

జలంధర్, డిసెంబరు 10: అమృత్‌సర్‌లో 10 రూపాయల దొంగనోట్లు మార్చుచున్న ఒక గజదొంగ ఇటీవల అరెస్టు చేయబడెను. అతడు పోలీసులకు తమపట్టు నంతనూ చెప్పివేసెను. కలకత్తాలో ఈ దొంగనోట్లన్నీ తయారగుచున్నవని అవి అన్ని రాష్ట్రాలలో చెలామణీ అగుచున్నవని అతడు వివరములతోసహా చెప్పినందున కలకత్తా పోలీసులు ముఠా నాయకుని, అతని అనుచరులలో 3 గురిని అరెస్టుచేసిరి. ఈ ముఠావారు కోట్లకొలది విలువైన 10 రూపాయలనోట్లను తయారుచేసిరట.

తూర్పు, పశ్చిమ బెంగాల్ పోలీసుల సంఘర్షణ

కలకత్తా, డిసెంబరు 10: దినాజ్‌పూర్ ప్రాంతి సరిహద్దులలో తూర్పు పాకిస్థాన్ పోలీసుదళ మొకటి, పశ్చిమ బెంగాల్ పోలీసు దళమొకటి సంఘర్షించినవని, ధాన్యపు దొంగరవాణాపై ఈ కలహము తటస్థించెనని ఒకవార్త వచ్చినది. ఎందరు మరణించిరో తెలియుటలేదు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ ఎం. డి. పరీక్షా ఫలితాలు

వాల్టేరు, డిసెంబరు 10: ఈ సంవత్సరం నవంబరు, డిసెంబరు మాసములలో జరిగిన ఎం. డి. డిగ్రీపరీక్షలలో ఈ దిగువ వారు ఉత్తీర్ణులైరి: 1 వ భాగంచి:-329, 330 333. 2, 3, 6 భాగాలలో ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

ఆంధ్రరాష్ట్రం వెంటనే ఏర్పరచవచ్చు

రాధాకుముద ముఖర్జీ అభిప్రాయం

తాడేపల్లిగూడెం, డిసెంబర్ 10: అఖిల భారత భాషాప్రయుక్త రాష్ట్ర సమితి అధ్యక్షులు డాక్టర్ రాధాకుముద ముఖర్జీగారు గత రాత్రి కలకత్తా మెయిల్లో చెన్నపట్నం వెళ్లుచుండగా పశ్చిమ గోదావరి జిల్లా సమితి కార్యవర్గి దద్దనాల లక్ష్మీనారాయణ గారు ఈ పురి ప్లాట్‌ఫారం మీద వారికి పూలదండవేసి స్వాగతపత్రం సమర్పించిరి. డాక్టరు ముఖర్జీగారు మాట్లాడుచు, అన్నిహంసులుగల 'ఆంధ్రరాష్ట్రం' వెనువెంటనే ఏర్పాటు చేయాలని, మిగతా రాష్ట్రములతోపాటు దీనిని నాయిదా వేయరాదనిరి.

సరిహద్దుల విషయం ప్రస్తావించుచూ, ఆంధ్రులు, తమిళులు సోదరభావంతో సరిహద్దులు ఏర్పాటు చేసుకోవచ్చునని, ఇందుకు తా మొక కొత్తస్కీము తయారుచేసిరనీ చెన్నపట్నంలో స్థానికనాయకులతో సంప్రదించి, దానిని ప్రకటించెద మనిరి. డి. యల్. సత్యనారాయణ గారు డాక్టరు ముఖర్జీగారికి వందనములు తెల్పిరి.

పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునికి విందులు

తాడేపల్లిగూడెం, డిసెంబరు 10: పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నిక అయిన సందర్భమున శ్రీ పీరమాచనేని వెంకట నారాయణ గారికి మంచాల గెరటురాజుగారు అల్పాహార విందు చేసిరి. కొమ్మారెడ్డి సూర్య నారాయణ, భూపతిరాజు సుబ్బ తాతరాజు, గొట్టిముక్కల రామచంద్రరాజు, పోడూరి పీర్రాజు గార్లు స్థానిక పురప్రముఖులు పాల్గొనిరి. ఈ సందర్భంలోనే తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు తుమ్మలపల్లి సత్యనారాయణ మూర్తిగారుకూడా ఒక అల్పాహారవిందు చేసిరి.

రేడియో ప్రోగ్రాములు.

విజయవాడ

డిశంబరు 14 మంగళవారం

విజయవాడ (357.1) మీటర్లు

ఉ. 7-0 గం. సుప్రభాతం 7-10 తెలుగు వార్తలు. 7-20 గీతావళి, ఎం. వెంకటేశ్వరరావు 7-30 సి. హెచ్. భీమశంకరరావుగారి, పాట. 8.0 ఇ. వార్తలు 8-15 గాత్రపాట. 8-30 సి. హెచ్. భీమశంకరరావు 6-0 ఇ. వార్తలు. 6-10 స్థానిక వార్తలు. 6-20 గీతావళి, ఎం. వెంకటేశ్వరరావు 6-30 గ్రామస్తుల కార్యక్రమం (మదరాసునుండి) 7-15 తెలుగు వార్తలు. 7-30 గీతామంజరి 7-45 మన తెనుగుసీమ, రాయలసీమ 8-0 1960 లో శ్రీ సుడిపాటి వెంకటచలంగారి ఊహాచిత్రం. 8-30 గాత్రపాట. 9-0 ఇ. వార్తలు. 9-15 విశ్వ విద్యాలయాలకు, కుమిష్టరీగూర్చి ఇం. ఉపన్యాసం. 9-30 తారాపదములు.

మదరాసు

డిశంబరు 14 మంగళవారం

మదరాసు (2)

7-20 రికార్డులు. 7-30 పాలఘాటు సుబ్రహ్మణ్యయ్యరు, పాట. 8-0 ఇ. వార్తలు. 8-15 టాకీ రికార్డులు. 8-30 పరోజ రామచంద్రన్ పాట. 1-0 మిహిళా మండలి ఎదిగే పిల్లలలో సూక్ష్మ మయిన మార్పులు, ప్రసంగం. పిల్లల పెంపకం, మాంటిసరయి పద్ధతి వికాశలింగంగారి లంకాద్వీపంపై వ్యాఖ్య. 1-30 ఇం. వార్తలు. 1-40 ఫిల్మ్ రికార్డులు. 2-5 తెలుగు వార్తలు. 2-15 హైస్కూళ్లకు తెలుగులో క్రొత్తమ్వెలు, ప్రజాస్వామ్య నిర్మాణం. పట్టణములు ప్రజలు-మధుర మ. సత్యనారాయణ శర్మగారి ప్రసంగం. 2-45 రికార్డులు. 4-0 ప్రాథమిక పాఠశాలలకు, త్యాగంగూర్చి ప్రసంగం. (జె. బ్రహ్మానంద) మహాపురుషులు, గోపాల కృష్ణయ్యగారు, ఎక్. కా. ప్రసాదు ప్రసంగం. 4-30 ఇ. సంగీతం. 5-30 టి. కేళీవులు, ఫిలలు. 6-30 గ్రామస్తుల కార్యక్రమం. భాస్కర రామాయణం, పురాణ కాలక్షేపం. గొల్ల పెంపకం, ప్రసంగం. తరంగిని. విశేష లేమిటి. 7-30 భావి భారత సౌభాగ్యం, రామపాదసాగరం గూర్చి డా॥ కె ఎల్. రావుగారి ప్రసంగం 7-45 ఎం. మరియప్పస్వామిగలు, పాట. 9-30 రికార్డులు. 9-40 ఎస్. గోపినాథను పాట.

చేనేత లుంగీలు

చిత్తూరు జిల్లా అమ్మవారిపుప్పం చేతి మగ్గము లుంగీ పరిశ్రమ సంఘ ప్రతినిధులు 10 తేదీ మంత్రి సీతారామ రెడ్డిగారిని దర్శించి, నాల్గు నెలలనుండి పాకిస్థానకు ఎగుమతి నిలచిపోయినందున చేతనాంధ్రకు తిండిలేక బాధపడుచున్నారని విన్నవించిరి. ఈ విషయం ఇండియా ప్రభుత్వం వారు ఆలోచిస్తున్నారని మంత్రిగారు దలిపిరి.

బాధకరమగు కురుపులు దీనితో నయమగును

Germex

యీ అయింటుమెంటు క్రిములను సంహరించి పుచుపుచు నయము చేయును. ప్రమాదకరమగు అంటువ్యాధులను రానీయక ఇది గాయపడిన చర్మమును త్వరితముగా నయముచేయును.

ఇది క్రిములను సంహరించును.
ఇది కురుపులను నయముచేయును.

తయారుచేయువారు:
లిటిల్స్ ఓరియంటల్ డ్రగ్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్.,
మద్రాసు, బొంబాయి, కలకత్తా.

టెండరు

భీమవరములో మామిడితోట

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరము శివారు సనుపూడి గ్రామములో కాల్వగట్టును ఆనుకొని ఓ. నెం 446/2 లో ఉన్న మా తాలూకు మామిడితోట ఒక యకరము విస్తీర్ణము గల దానిని అమ్ముదుము. కొనవలసిన వారు తాము కొనదలచిన హెచ్చు మొత్తమును తెలుపుచు ఈ నెలాఖరులోగా టెండరు పంపవలెను.

అయ్యంకి వేంకటరమణయ్య,
విజయవాడ 10-12-48 | కార్యదర్శి, ప్రకృతి కార్యాలయ ట్రస్టు.

ప్రకటన

శ్రీ విరుపాక్షేశ్వరస్వామి ఫలపూజ

సర్వధారి సంవత్సరము మార్గశిర బ॥ 2 తారీఖు 18-12-1948 శనివారము మామూలు మేరకు జరుగును.

Hampi 10-12-48. Y. Narasimha Sastry, For Dewan.

నోటీసు

విశాఖపట్టణం ప్రి॥ సబ్ కోర్టులో O. S. 64/48.

వాది: శ్రీమతి ముత్తా రాజమ్మగారు.
ప్రతివాదులు: శ్రీ పేర్ల అన్నపూర్ణమ్మగారు వగైరా.
To గోపరాజు గోపాలరావుగారి భార్య లక్ష్మీనరసయ్యమ్మగారు. సా॥ విజయనగరం. 2వ ప్రతివా.

మీ వగైరాలుమైన సొమ్ముల రాబట్టే నిమిత్తము పై కోర్టులో వ్యాజ్యము తెచ్చినందువలన సదరు దావాకు ప్రత్యుత్తరము చెప్పుటకు 17-12-48 తేదికి వాయిదా అయి వున్నది. ఆ రోజున మీరు హాజరు కానిచో, మీ పరోక్షమున తీర్మానించబడు నని తెలియచేయడమయినది.

విశాఖపట్టణం 23-11-48. } B. B. Sankara Sastri, వారుల పరం అడ్వొకేటు.

ప్యారీవారి మిఠాయిలు

మీకు — నాకు

ఇప్పుడు సమృద్ధిగా కొనండి! ప్యారీ వారి మిఠాయిలు మరల ఇవిగో!

అధిక తీపిగలవి

టాఫీలు-కేరమెల్స్, పిప్పరమెంట్లు, లలక్ ఫ్రూట్, బాయిల్డ్ స్వీట్లు మొదలగునవి

గ్రేవ్డమను నెయ్యి పంచదారతో చేయబడినవి. కమ్మని మరులు

Parry's ప్యారీస్

ప్యారీ & కం॥ లి॥ మద్రాసు.
గ్రేవ్డమను మిఠాయిలను తయారు చేయువారు.